విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

గురువారం 25 జులై 2024 8 పేజీలు

యూనివర్సిటీ ఎన్.ఎం.ఆర్‌లను

టైం స్కేల్ ఉద్యోగులుగా గుర్తించాలి

- రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ.రామానాయుడు

విశాలాంధ్ర -తిరుపతి : ఎస్.వి.యూనివర్సిటీ ఎన్.ఎం.ఆర్ లను టైం స్కేల్ ఉద్యోగులుగా గుర్తించాలని నూతనంగా బాధితులు తీసుకున్న విసి ఆచార్య అప్పారావు గారిని యూని వర్సిటీ హాస్టల్ ఎన్.ఎం.ఆర్ యూనియన్ ఆధ్వర్యంలో కలవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ రామానాయుడు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా చాలీచాలని జీతాలతో ఎన్ఎంఆర్‌లు గానే పదవి అయిపోతానే వెళ్ళిపోతున్నారని జీవితాలు నాశనం అవుతున్నాయని 25 సంవత్సరాలుగా టైం స్కేల్ ఎంప్లాయ్‌గా తీసుకోలేదని వీసీకి విన్న వించారు . విసి అప్పారావు స్పందిస్తూ హాస్టల్ ఎన్ఎం ఆర్‌ల వారి బాధలను

2

ప్రజా సమస్యల పరిష్కారానికే

అధిక ప్రాధాన్యత

- నూతన కమిషనర్ నారపురెడ్డి మౌర్య

విశాలాంధ్ర -తిరుపతి : తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్‌గా, అదే విధంగా తిరుపతి స్మార్ట్ సిటీ ఎండి గా నారపురెడ్డి మౌర్య ఐఏఎస్ బుధవారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమి షనర్ చాంబర్ నందు అధికారికంగ బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా మీడియాతో కమిషనర్ మౌర్య మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికే అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగు తుందన్నారు. కౌన్సిల్ సహకారంతో అధికారులను, సిబ్బందిని

2

తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన శుభం భన్సల్

విశాలాంధ్ర -తిరుపతి : తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్‌గా నేటి బుధవారం ఉదయం శుభం భన్సల్ జిల్లా కలెక్టరేట్ నందు బాధ్యతలు స్వీకరించారు. 2020 బ్యాచ్ ఐఏఎస్ బ్యాచ్ కు చెందిన వారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారు కొలు వైన తిరుపతి జిల్లాలో జెసిగా పని చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలను సమర్థవం తంగా అమలు చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.

2

అన్నప్రసాదాలకు నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలి

- రైస్ మిల్లర్లతో టీటీడీ ఈవో సమావేశం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్: తిరుమలకు విచ్చేసే వేలాది మంది భక్తులకు అందించే అన్నప్రసాదాల రుచిని పెంచేందుకు నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలని టీటీడీ ఈవో జె. శ్యామల రావు రైస్ మిల్లర్లను కోరారు. తిరుపతి టీటీడీ పరిపాలనా భవనం లోని సమావేశ మందిరంలో టీటీడీకి బియ్యం సరఫరా చేస్తున్న రైస్‌మిల్లర్లతో బుధవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెం దిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు బియ్యం సేకరణ సమ యంలో నాణ్యత ప్రమాణాలను పెంపొందిం చడంలో దోహదపడే అంశాలను ఇవ్వాలని కోరారు.

2



టైం స్కేల్ ఉద్యోగులుగా గుర్తించాలి

(మొదటి పేజీ తరువాయి) నేను కళ్ళారా చూశానని యూనివర్సిటీ అభివృద్ధి కోసం వారి కష్టం మొదటి భాగంలో ఉందని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి టైం స్కేల్ ఉద్యోగులుగా తీసుకోవడం కోసం ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. యూనివర్సిటీలో రాజకీయాల కతీతంగా అభివృద్ధి చేయాలని యూనియన్ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు జల్లా విశ్వనాథ్, ఏఐటీయూసీ నగర అధ్యక్షులు కే.వై.రాజా, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి చలపతి, ఎన్ఎంఆర్‌ల యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు రాజశేఖర్ సుధాకర్, హేమగిరి బాలాజీ ఢిల్లీబాబు, వినాయకు, ప్రసాదు,వేలుమలై, నాగమ్మ, బి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన శుభం భన్సల్

(మొదటి పేజీ తరువాయి) జెసి గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ ను వారు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, పలువురు జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఎఓ జయరాములు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు నూతన జెసి గారికి శుభాకాంక్షలు తెలిపారు.

అధిక ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి) సమన్వ యం చేసుకుంటూ తిరుపతి నగరాభివృద్దికి కృషి చేస్తామన్నారు. ప్రజా సమస్యలపై వచ్చే పిర్యాధులను సకాలంలో పరిష్కరించేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం అన్ని విభాగాల అధిపతులతో జరిగిన సమావేశంలో అన్ని విభాగాలకు సంబంధించిన విషయాలపై చర్చించడం జరిగింది. అధికారులతో కమిషనర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ తిరుపతి నగర అభివృద్దికి కలిసికట్టుగా సమన్వయంతో పని చేద్దామని సూచించారు. నూతన కమిషనర్ మౌర్యకు అధికారులు, సిబ్బంది, పలువురు కార్పొరేటర్లు స్వాగత శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, ఉప కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామి రెడ్డి, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, కె.ఎల్.వర్మ, సెక్రటరీ రాధిక, మేనేజర్ చిట్టిబాబు, అడిషనల్ సిటీ ప్లానర్ బాలసుబ్రమణ్యం, వెటర్నరీ ఆఫీసర్ నాగేంద్ర రెడ్డి, హార్టి కల్చర్ ఆఫీసర్ హరికృష్ణా రెడ్డి, మెప్మా కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలి

(మొదటి పేజీ తరువాయి) తద్వారా టెండర్లకు ఆహ్వానించే సమయంలో వాటిని చేర్చవచ్చు అన్నారు.అన్నం రుచిని పెంపొం దించేందుకు రైస్ మిల్లర్స్ పలు సూచనలు చేశారు. ఇందులో ముఖ్యంగా మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసా దంలో వంట పరికరాలు దశాబ్దంన్నర కాలం నాటివి కావడంతో వాటి స్థానంలో అత్యాధునిక యంత్రాలను ఏర్పాటు చేయాలని ఈవో దృష్టికి తీసుకెళ్లారు.ఈ మేరకు ఈవో స్పందిస్తూ ఇప్పటికే టీటీడీ ఈ విషయమై ఆలోచన చేసిందని, త్వరలో వంటశాలలను ఆధునీకరించనున్నట్లు ఈవో తెలిపారు.ఈ సమావేశంలో జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, అన్నప్రసాదం డిప్యూటీ ఈవో రాజేంద్రకుమార్, ప్రత్యేక అధికారి (కేటరింగ్) శాస్త్రి, ఈఈ ప్రొక్యూర్‌మెంట్ మురళీకృష్ణ, ఏపీ, తెలంగాణ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

సిమ్స్ హాస్పిటల్ లోగల జనరిక్ మెడికల్ షాపులను పరిశీలించిన బీజేపీ బృందం

విశాలాంధ్ర -తిరుపతి : భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద ప్రజలకి ఆరోగ్యపరంగా ఉపయోగపడాల ఉద్దేశంతో దేశములోనే అనేక ప్రదేశాలలో ప్రధానమంత్రి భారతీయ ఔషధ జనరిక్ మెడికల్ షాపులను ఏర్పాటు చేయడం జరిగింది. అందులో భాగంగా రాయలసీమకే తలమానికమైన తిరుపతి సిమ్స్ హాస్పిటల్ లో గల ఔషధ జనరిక్ మందులు కాకుండా ఇతర మందులను అమ్ముతున్నారని ప్రజల ఫిర్యాదు మేరకు భారతీయ జనతా పార్టీ బృందం పరిశీలించిన మెదట జరిగినది . ఈ సందర్భంగా భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఔషధ జనరిక్ మందులు అమ్మకుండా అధిక ధరలు గల మెడిసిన్ అమ్ముతూ పేద ప్రజలు నడ్డి విరుస్తున్నారని దీనిపైన విచారణ చేయాలని సిమ్స్ డైరెక్టర్ రవికుమార్ గారికి తెలపగా వారు సానుకూలంగా స్పందించి జనరిక్ మెడికల్ షాపు మీద విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటారని తెలిపారు. వారంలోగా ఆ షాపు రద్దు చేయకపోతే మేము పై అధికారులకు తెలియజేసి చర్య తీసుకుంటామని తెలపడం జరిగింది.

టీచ్ టూల్‌తో అత్యుత్తమ బోధన సాధ్యం: డీవైఈవో

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి టీచ్ టూల్ తో ఉపాధ్యాయులు అత్యుత్తమ బోధన అందించేందుకు సాధ్యమవుతుందని పుత్తూరు డీవైఈవో ప్రభాకర్ రాజు అన్నారు. శ్రీకాళహస్తి పట్టణం ఆర్ పీబీఎస్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న టీచ్ టూల్ ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు పాఠ్యాంశంలోని అన్ని విభాగాల ద్వారా నాణ్యమైన బోధన కొనసాగించేందుకు టీచ్ టూల్ పరిశీలన ఎంతగానో సహకరిస్తుందన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులు తరగతి గదిలో ఉపాధ్యాయుల బోధనను ఘనంగా చేసి సంబంధిత యాప్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంవో శివశంకరయ్య, డైట్ అధ్యాపకులు చెంగల్ రాజు, రాష్ట్ర పరిశీలకులు విజయ, ఎంఈవో భువనేశ్వరి, ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి, రిసోర్స్ పర్సన్లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెద్దిరెడ్డి ఎమ్మెల్యే పదవికి ఎసరు..?

హైకోర్టులో బిగిసుకున్న అనర్హత కేసు
142 ఆస్తులను అఫడవిట్ లో చూపకుండా దాచిన పెద్దిరెడ్డి
పూర్తి సాక్ష్యాధారాలతో హైకోర్టులో రామచంద్ర యాదవ్ పిటిషన్..
మదనపల్లె రికార్డుల దహనం వెనుక కారణం ఈ కేసే..?

విశాలాంధ్ర - పుంగనూరు : మాజీ మంత్రి.. వైసీపీ కీలక నేత పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి ఇక ఎమ్మెల్యే పదవి కూడా కోల్పోయే ప్రమాదాల్లో పడ్డారు.. ఎన్నికల అఫడవిట్ లో ఆయన చూపని ఆస్తులను లెక్కకట్టి.. పక్కా ఆధారాలతో బీసీవై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ హైకోర్టులో వేసిన పిటిషన్ విచారణ ఇప్పుడు కీలక దశలో ఉంది.. బుధవారం హైకోర్టులో ఈ కేసు విచారణకు జరిగింది.. ఇరు పక్షాల న్యాయవాదులు సహా, పుంగనూరు నియోజకవర్గ ఎన్నికల అధికారి కూడా వచ్చారు.. "పెద్దిరెడ్డి అనర్హుడిగా మారితే.. తర్వాత స్థానంలో ఉన్న చల్లా రామచంద్రారెడ్డి ఎమ్మెల్యే అవుతారు.. ఆయన కూడా ఈ కేసులో ముఖ్యమే, ఆయనను కూడా విచారణలో భాగస్వామి చేస్తూ నోటీసులు ఇవ్వండి, ఇంప్లీడ్ చేయండి" అని హైకోర్టు ఆదేశించింది.. ఇది ఈ కేసులో కీలక పరిణామం.. 142 ఆస్తులు పూర్తిగా ఆధారాలున్నాయి..! ఈ పిటిషన్ వేసిన రామచంద్ర యాదవ్ పకడ్బందీగా వ్యవహరించారు.. తెరవెనుక వ్యూహాత్మకంగా పావులు కదిపారు.. అత్యంత కీలకమైన ఆధారాలు సేకరించారు. పెద్దిరెడ్డిని అనర్హుడిగా చేయాలంటే కావాల్సిన అన్ని రకాల ఆధారాలు సేకరించి, పెద్దిరెడ్డి తప్పించుకునే మరో దారి లేకుండా చేసి, కోర్టులో పిటిషన్ వేశారు. అందుకే ఎన్నికలకు సంబంధించి హైకోర్టులో ఎన్ని పిటిషన్లు దాఖలైన సీరియస్ గా తీసుకోని హైకోర్టు ఈ పిటిషన్ లో మాత్రం విషయం ఉండడంతో విచారణకు స్వీకరించి, ప్రతివాదులకు నోటీసులిచ్చి, ఈరోజు ఇంప్లీడ్ కూడా ఆదేశించింది.. "పెద్దిరెడ్డి అఫడవిట్ క్షుణ్ణంగా పరిశీలిస్తే ఆయన దాచిన ఆస్తులు చాలానే కనిపిస్తాయి. ఎవరూ ఏమి చేయలేరు, ఎవరూ అంత వరకు వెళ్ళలేరు, ఏదైనా చేసేయొచ్చు, ఎవర్నైనా మోసం చేసేయొచ్చు.. అనే ధీమాతో, మదంతో పెద్దిరెడ్డి అక్రమాస్తులను దాచి పెట్టారు.. ఈ పిటిషన్ లో మొత్తం ఆధారాలు అన్ని ఇచ్చాము, ఆస్తుల లెక్కలు, భూ రికార్డులు, వివరాలు అన్నీ ఇచ్చాము.. ఆ 142 భూ రికార్డులు పెద్దిరెడ్డి, ఆయన భార్య పేరిట ఉన్నవే.. అవేమి ఆయన అఫడవిట్ లో చూపించలేదు.. ఎప్పటికీ అన్యాయాన్ని గెలవనీయను.., అక్ర మాలను సహించను, అరాచకాల్ని భరించను" అందుకే పెద్దిరెడ్డిపై అనర్హత వేటు పడినా నేను ఎమ్మెల్యే అవ్వను.. కానీ అక్కడ న్యాయం గెలవడం ముఖ్యం, అక్రమార్కుడు ఓటమి ముఖ్యం, పెద్దిరెడ్డి లాంటి వ్యక్తి ఎమ్మెల్యేగానే కాదు, అసలు రాజకీయాల్లోనే ఉండకూడదు" అందుకే నా పోరాటం అని రామచంద్ర యాదవ్ పేర్కొన్నారు.. మదనపల్లె రికార్డుల దహనంకి, దీనికి లింకు..! ఈ కేసుని పూర్తిగా పరిశీలిస్తే దీనిలో పేర్కొన్న 142 అక్రమాస్తుల వివరాలు మదనపల్లె సబ్ కలెక్టరేట్ పరిధిలోనే ఉన్నాయి.. కోర్టు విషయాన్నీ సీరియస్ గా తీసుకోవడం, ఎన్నికల అధికారి కూడా కోర్టుకి వెళ్లి సమాధానం చెప్పుకోవడంతో కేసులో సీరియస్ అంశం, సంచలన అంశం బయటకు వచ్చే అవకాశం కనిపిస్తుంది.. అందుకే ఈ పిటిషన్ దాఖలైనప్పటి నుండి తప్పించుకోవడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తున్న పెద్దిరెడ్డి, చివరికి వేరే దారి లేక, చట్టానికి దొరకకుండా ఉండేందుకు, ఆధారాలు దొరకకుండా ఉండేందుకు మదనపల్లె సబ్ కలక్టరేట్ లోని రికార్డులను తగలబెట్టించారు అనేది అనుమానించాల్సిన విషయమే.. ఈ కేసులో, ఈ లింకులో మొత్తం తలదూర్చి కూపీలాగితే కొని సంచలన నిజాలు బయటకు వచ్చే అవకాశం కనిపిస్తుంది..

ఎన్నికల ప్రత్యేక మ్యానిఫెస్టోను అమలు చేసేందుకు చంద్రబాబు కృషి

- నారా భువనేశ్వరి

విశాలాంధ్ర - కుప్పం : నాలుగు రోజుల పర్యటనలో భాగంగా 2వ రోజు నారా భువనేశ్వరికి కుప్పం ప్రజలు నీరాజనాలు పలికారు. మహిళలు హారతులు పట్టి స్వాగతంపలికారు. ఆమె కత్తిమానిపల్లి క్రాస్, చందం గ్రామాల్లో ఎన్టీఆర్ చిత్రపటాలకు నివాళులు అర్పించారు. పలు గ్రామాల్లో మహిళలు తో ముఖాముఖి లో పాల్గొన్నారు. వైసీపీ పాలనలో కుప్పం ప్రజలు, రాష్ట్ర ప్రజలు అనేక అరాచకాలు ఎదుర్కొన్నరు అని నారా భువనేశ్వరి అన్నారు. ఈ అరాచకాలను అంతం చేసేందుకు కూటమి ప్రభుత్వాన్ని తెచ్చిన ప్రతి ఒక్కరికీ నా ధన్యవాదాలు.వైసీపీ పాలనలో స్వేచ్ఛగా మాట్లాడుకునే పరిస్థితి లేదు, స్వేచ్ఛగా ఓట్లు వేసే పరిస్థితులు కూడా లేవు. రాష్ట్ర ప్రజలు 2024 ఎన్నికల్లో ప్రజాప్రభుత్వాన్ని తీసుకొచ్చి స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను సాధించుకున్నారు. 2024 ఎన్నికల్లో మహిళలు తమ కుటుంబ సభ్యులను ప్రోత్సహించి ముందుకు నడిపించారు. అందుకే ఇంత పెద్ద ఫలితాలను మనం సాధించాం. చంద్రబాబును కుప్పం ప్రజలు 8సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారు, 4సార్లు ముఖ్యమంత్రిగా చేసుకున్నారు. కుప్పం నియోజకవర్గానికి చంద్రబాబు ప్రత్యేక మ్యానిఫెస్టోను ఎన్నికల సమయంలో ఇచ్చారు..దీన్ని అమలు చేసేందుకు చంద్రబాబు కృషి చేస్తున్నారు. కుప్పం యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లి పోయారు. ఈ పరిస్థితి ఉండకూడదనే ఉద్దేశంతో కుప్పంలో 3పెద్ద పరి శ్రమలు తీసుకురావాలని చంద్ర బాబు సంకల్పించారు. ఎన్.కొత్తపల్లి, పైపాళ్యం గ్రామాలు ఎన్నికల్లో చాలా మంచి మెజార్టీ తెచ్చారు మీ అందరికీ నా కృతజ్ఞతలు అని, చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేస్తారు. యువతకు 20లక్షల ఉద్యోగాలు ఇస్తారు నారా భువనేశ్వరి అన్నారు. వైసీపీ ప్రభుత్వం అమ్మిన కల్తీ మద్యం తాగి అనేక మంది చనిపోయారు. వారి కుటుంబంలోని మహిళలు నన్ను కలిసి తమ కష్టాలు చెప్పుకున్నారన్నారు. కుప్పం నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ మంచినీటి కుళాయిలు, రోడ్లు, అందుబాటులో పాఠశాలలు వంటి మౌలిక సదుపాయాలను తీసుకురావడానికి చంద్రబాబు, లోకేష్ ప్రయత్నిస్తున్నారు. కుప్పం అభివృద్ధి కోసం ప్రత్యేక అధికారిని చంద్రబాబు నియమించారు. ఆయన మీ సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటారు నారా భువనేశ్వరి అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ కుప్పం నియోజకవర్గానికి భువనమ్మ రావడం మనకు పండుగ లాంటిది. చంద్రబాబు, లోకేష్, భువనమ్మ కుప్పం ప్రజలపై ప్రేమాభిమానాలు కురిపించడం మన అదృష్టం. మహిళలకు ఎలాంటి సమస్యలు ఉన్నా భువనమ్మకు వినతిపత్రంలో తెలియజేస్తే పరిష్కరిస్తారు అని అన్నారు.ఏనుగు దాడిలో గాయపడిన వ్యక్తికి చెక్కు రూపంలో ఆర్థికసాయం కొంతకాలం క్రితం నూలుకుంట గ్రామానికి చెందిన కరిసిద్దప్ప అనే వ్యక్తిపై ఏనుగు దాడి చేసింది. ఈ దాడిలో కరిసిద్దప్ప తీవ్రంగా గాయపడ్డారు. కరిసిద్దప్పకు అటవీశాఖ నుండి పరిహారంగా వచ్చిన రూ.88,745 చెక్కును నారా భువనేశ్వరి ఎన్.కొత్తపల్లి గ్రామంలో అందించారు. కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

నాయుడుపేట పురపాలకసంఘము

వేలము ప్రకటన

ప్రభుత్వ ఉత్తర్వులు నెం.68, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్మెంట్ (J1) డిపార్టుమెంటు తేది.31.05.2022 మరియు మునిసిపల్ కౌన్సిల్ వారి తీర్మానము నెం.361, తేది.25.11.2022 ప్రకారము వేలము నిర్వహించి కేటాయించడమైనది. మరియు క్రింది అంతస్తులో 5 షాపు రూములు శిథిలావస్థలో వుండినవి నిర్మాణము పూర్తిఅయిన పిదప తుది ఉత్తర్వులు జారీచేసిన తేది నుండి 31.08.2027 వరకు 3 సంవత్సరముల కాలమునకు తేది.02.08.2024న ఉదయము 11.00 గంటలకు పురపాలకసంఘ కార్యాలయ ఆవరణములో బహిరంగ వేలము వేయబడును. వేలము పాటలో పాల్గొనదలచినవారు వేలము డిపాజిట్టు చెల్లించి సాల్వెన్సి ధ్రువ పత్రము సమర్పించి గెజిట్ నోటిఫికేషను నెం.31, తేది.24.01.2020వి లోని వేలము షరతులకు లోబడి వేలము పాటలో పాల్గొనవలెను. వేలము పాటలో షాపు రూము దక్కించుకున్న లీజుదారుడు ముందుగా 12 నెలల అడ్వాన్సు కిస్తు చెల్లించవలెను. మరియు నిబంధసల ప్రకారము అగ్రిమెంటు దాఖలు పరచవలెను.

వ. నెం.	షాపింగ్ కాంప్లెక్స్	షాపు రూము నెం.	ఒక షాపుకు వేలము డిపాజిట్టు రూ.	సాల్వెన్సి విలువ
1	2	3	4	5
1	నేదురుమల్లి జనార్ధనరెడ్డి షాపింగ్ కాంప్లెక్స్	1) రూ.15,000/- పరిసర ప్రాంత అద్దె విలువ గల షాపు నెం.1,4,5,11మరియు15	3,00,000/-	5,00,000/-

Note: వేలం పాటలో పాల్గొను పాటదారులు డిపాజిట్టు నగదు రూపములో చెల్లించిన వారినే వేలం నందు పాల్గొనుటకు అనుమతించబడును. మిగతా వివరములు కార్యాలయము పనిచేయు వేళలలో అడిగి తెలుసుకొనవలయును.

సం॥ యం.జనార్ధనరెడ్డి
కమిషనరు
నాయుడుపేట పురపాలకసంఘము

పట్టణ సమస్యలను పరిష్కరించండి

- పురపాలక కమిషనర్‌కి వినతిపత్రం అందజేసిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణ పరిధిలో నెల కొని ఉన్న ప్రధాన సమస్యలను గూడూరు మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని వాటిని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసు కుంటున్నట్లు కమిషనర్ వెంకటేశ్వరరావు తెలిపారని తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చెంచురామయ్య తెలిపారు . తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని మున్సిపల్ శాఖ కార్యాలయంలో టిడిపి నాయకులు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు . రాష్ట్రంలో ఎన్.డి. ఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గూడూరు ఎమ్మెల్యేగా స్థానిక సునీల్ కుమార్ విజయం సాధించడంతో గూడూరు నియోజకవర్గ పరిధిలో నెలకొనే ఉన్న ప్రధాన సమస్యలను గుర్తించాలని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులకు ఆదేశాలు జారీ చేశారు . ఈ క్రమంలో గూడూరు పట్టణ టిడిపి కమిటీ నాయకులు పట్టణ పరిధిలో పర్యటించి నెలకొని ఉన్న సమస్యలను గుర్తించారు ఈ క్రమంలో పట్టణ టిడిపి నాయకులు గూడూరు పట్టణం లోని మున్సిపల్ శాఖ కార్యాలయంలో గూడూరు మున్సిపల్ కమిషనర్ వెంకటే శ్వరరావు ను కలిసి వారు గుర్తించిన ప్రధాన సమస్యలను వివరించారు . ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి చెంచురామయ్య మీడియాతో మాట్లాడుతూ గూడూరు పట్టణ పరిధిలోని శివారు ప్రాంతాల్లో విద్యుత్ దీపాలు లేక ఆ ప్రాంత ప్రజలు అవస్థలు పడుతున్నారని కమిషనర్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు అదే విధంగా పట్టణ పరిధిలో ఉన్న కాలువల్లో సిల్టు తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టాలని మరియు దోమల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరినట్లు తెలి పారు . ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షుడు శ్రీనివాసులు టిడిపి నాయకులు ఇజ్రా యిల్ కుమార్, అబ్దుల్ రహీమ్, తదితరులు పాల్గొన్నారు .

దళితసాహిత్యానికి దార్శనికుడు జాషువా

విశాలాంధ్ర -తిరుపతి : కవి చక్రవర్తి గుఱ్ఱం జాషువా 53వ వర్ధంతి సభ వేమన విజ్ఞానకేంద్రం, ఇంగ్లీష్ మీడి యం హైస్కూల్ సంయుక్తంగా పాఠశా లలో నిర్వహించిన సభలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, .సురేంద్ర అధ్యక్షత వహించారు. సభప్రారంభలో జాషువా చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులర్పిం చడం జరిగింది. ఈ సభలో యూనివర్సిటీ పరిశోధకవిద్యార్థి గరికపాటి రమేష్ బాబు గారు మాట్లాడుతూ ఆధునిక తెలుగు కవులలో స్థానం పొందిన గొప్పకవి.సమకాలీన కవిత్వ ఒరవడియైన భావ కవిత్వ రీతి నుండి పక్కకు జరిగి, సామాజిక రుగ్మతలపై తన రచనలు చేసాడు. జాషువా .అంటరాని వాడని అనేక అవమా నాలు ఎదుర్కొన్నాడు. అయితే కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని వివక్షపై,మూఢా చారాల పై తిరగబడ్డాడు జాషువాబీ ఛీత్కారాలు ఎదురైన చోటే సత్కారాలు పొందాడని తెలియచే సారు.ఈ కార్యక్రమలో వేమనవిజ్ఞానకేంద్రం ప్రధాన కార్యదర్శి మల్లారపు నాగార్జున, తిరుపతి బాలోత్సవం అధ్యక్ష,కార్యదర్శులు నడ్డినారాయణ, గురునాదం,టిటిడి ఉద్యోగసం ఘం నాయకులు తలారి మహేష్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్‌కు వరాల జల్లు

చంద్రబాబు నాయుడు కృషి వల్లే ఇది సాధ్యమైంది

హర్షం వ్యక్తం చేసిన గుడిపాల తెలుగుదేశం పార్టీ నాయకులు

విశాలాంధ్ర- గుడిపాల : 2024 - 2025 వార్షిక కేంద్ర బడ్జెట్ నందు ఆంధ్రప్రదేశ్ కు నిధులు కేటాయించినందుకు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కి ప్రత్యేక ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి 15వేల కోట్లు , ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు రాష్ట్రానికి ఉపాధి కల్పనకు నిధులు కల్పించడంపై తెలుగుదేశం పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధి ఎదుగుదలకు ఇదే తరహాతో రెట్టింపుగా రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడుతుందని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు, ఉపాధ్యక్షుడు దేవపత్ని అనిల్ చౌదరి, ప్రధాన కార్యదర్శి చంద్రమోహన్ ,మాజీ ఎంపీపీ నాగరాజు యాదవ్, సర్పంచులు గుర్రప్ప నాయుడు, అరుణ్ కుమార్ ,రఘునాథ నాయు డు, సంగీత ,సురేష్ ,మాజీ సర్పంచులు రవి నాయుడు ,పయణి , ఐజాక్, ధనంజీలు, చిట్టి, గోపి తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో యోగాభ్యాసం అంతర్భాగం చేయాలి

విశాలాంధ్ర - కార్వేటినగరం : సెకండరీ విద్యావిధానంలో యోగాభ్యాసాన్ని క్రీడలకు అనుసంధానం చేసీ ఆరోగ్య భారత్ నిర్మించాలని డీ.ఎం.పురం ఉన్నత పాఠశాల పీ.ఈ. టీ తిరుమలరాజు డిమాండ్ చేశారు.శిక్షా సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా 3వ రోజు బుధవారం పాఠశాల ఆవరణలో సంప్రదాయ క్రీడలు నిర్వహించారు.ప్రధానోపాధ్యాయులు కేశవులు గ్రామీణ ప్రాంతాల్లో ప్రాచుర్యం పొందిన కర్రాబిల్ల ఆట ఆడుతూ క్రీడలతో విద్యార్థులు ఏ విధంగా మానసిక ఉల్లాసం,ఆరోగ్యం తో పాటు ఏకాగ్రత పెంచుకోవచ్చో వివరిం చారు.మన రాష్ట్ర క్రీడ కబడ్డీ, ఖో - ఖో, అత్య - పత్య , తొక్కుడు బిళ్ళ , గోలీలు ,చెకోరి వంటి క్రీడలు నిర్వహించి బహుమతులు అందించారు.కార్యక్రమంలో ఉపాద్యా యులు హరిత,సరస్వతి,మాలతి,ఆశ,సుబ్రమణ్యం రెడ్డి వెంకటరమణయ్య,డిల్లి బాబు,చిన్నయ్య చెట్టి,రంజిత్ కుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టానికి అన్యాయం చేసిన నిర్మలమ్మ బడ్జెట్

- బికెయంయు జిల్లా కార్యదర్శి ప్రభాకర్ విమర్శ

విశాలాంధ్ర -తిరుపతి : కేంద్ర ప్రభుత్వంలో ఉన్న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఉపాధి హామీ కూలీలకు దళితులకు గిరిజనులకు వెనకబడిన వర్గాలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం తిరుపతి జిల్లా కార్యదర్శి సిహెచ్ ప్రభాకర్ తెలిపారు. బుధవారం తిరుపతి బైరాగి పట్టెడ లోని వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ముఖ్యుల సమావేశం జె. తులసి రాజన్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి సిహెచ్ ప్రభాకర్ మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా వామపక్ష పోరాటాల ఫలితంగా ఏర్పాటు చేసుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడానికి మోడీ అధికారంలోకి వచ్చినప్పటినుండి మోడీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నదని అందులో భాగంగానే నిన్న నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో ఉపాధి హామీ పథకానికి అవస రమైన నాలుగు లక్షల 20వేల కోట్లు కేటాయించాల్సి ఉండగా కేవలం మొక్కుబడిగా కేటాయింపులు చేయడం బాధాకరమన్నారు. ఇది పేద వర్గాలను మోసగించడమేనని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ వ్యవ సాయ కార్మిక సంఘం మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిన్నం పెంచలయ్య మాట్లాడుతూ ఈ బడ్జెట్ పేద వర్గాలను మోసగించడమే కాకుండా కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉన్నదని ఆయన అభిప్రాయపడ్డారు ఇప్పటికే అతివృష్టి అనావృష్టి వల్ల వ్యవసాయ కూలీలు ఏటా వలసల బోతున్నారని ఉపాధి హామీ చట్టం పనులు ఎంతో కొంత కూలీలకు ఉపశమనం ఇస్తున్నాయని అలాంటి చట్టానికి తూట్లు పొడవడం బిజెపికి పేదల పట్ల ప్రేమ లేకపోవడమేనని అన్నా రు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులను ఉపాధి హామీ కూలీలకే వినియోగించాలి తప్ప ఇతర కార్యక్రమాలకు ఉపయోగిం చకూడదని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించారు రాష్ట్రంలో దేశంలో ఉపాధి హామీ కూలీల జాబ్ కార్డులు పెరిగిన దానికి అనుగుణంగా బడ్జెట్ కేటాయి ంచాలి తప్ప మొక్కుబడి కార్యక్రమం చేయకూడదని హెచ్చరించారు ప్రతి జాబ్ కార్డు ఉపాధికి 200 రోజులు పని దినాలు రోజు కూలి 700 రూపాయలు అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలు వ్యవసాయ కూలీలతో పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మించల శివకుమార్ కత్తి ధర్మయ్య రుద్రపాక శ్రీనివాసులు కత్తి రవి తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర వ్యవసాయ విధానమే మేలు

- డా.ఏఆర్. రెడ్డి, ప్రధాన శాస్త్రవేత్త, ఐ.సి.ఏ.ఆర్, అటారీ

విశాలాంధ్ర -రామచంద్రాపురం : సమగ్ర వ్యవసాయ విధానం ద్వారా రైతుకు మంచి దిగుబడులు , ఆదాయం సాధ్యం అని ఐ.సి. ఏ.ఆర్ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్. ఏ.ఆర్.రెడ్డి అన్నారు. రాస్ కృషి విజ్ఞాన కేంద్రం పర్యవేక్షణలో భాగంగా ఈరోజు ఆయన కే.వి.కే దత్తత గ్రామమైన రామచంద్రాపురం మండలంలోని మిట్టూరు గ్రామంలో రైతుల పొలాలను సందర్శించారు. ముందుగా కే.వి.కే సీనియర్ శాస్త్రవేత్త డా. ఎస్. శ్రీనివా సులు దత్తత గ్రామాల్లో నిర్వహిస్తున్న వివిధ ప్రదర్శనా క్షేత్రాలు, విస్తరణ కార్యక్రమాల గురించి వివరించారు. మిట్టూరు గ్రామంలోని రైతు శ్రీ పురుషోత్తం నాయుడు సమగ్ర వ్యవసాయ విధానం ద్వారా సాగు చేస్తున్న డ్రమ్ సీడర్ తో విత్తిన వరి, వేరుశనగ విత్తనోత్పత్తి క్షేత్రం, కొబ్బరి, పశు గ్రాసం, పాడి పశువుల పోషణ, గోబర్ గ్యాస్ ప్లాంటు మొదలైన వాటిని సందర్శించారు. ప్రకృతి వ్యవసాయ విధానం, సమగ్ర వ్యవసాయ విధానం ద్వారా రైతుకు సాగు ఖర్చు తగ్గి ఆశించిన ఆదాయం వస్తుందని తెలిపారు. అదే విధంగా ఆయన రైతుతో ప్రకృతి వ్యవసాయ విధానంలో వాడే వివిధ కాషాయాల తయారీ, వాడే విధానం, డ్రం సీడర్ ద్వారా నేరుగా వరి విత్తే విధానం, సమగ్ర వ్యవసాయ విధానంలో రైతు ఖర్చు మరియు ఆదాయ వివరాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో డా ఏ.ఆర్. రెడ్డి, ప్రధాన శాస్త్రవేత్త, ఐ.సి.ఏ.ఆర్ - అటారీ, హైదరాబాదు, డా.ఎస్.శ్రీనివాసులు ,రాస్ కే.వి.కే సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్, శాస్త్రవేత్తలు దివ్య, రాము కుమార్, మిట్టూరు గ్రామ రైతులు పాల్గొన్నారు.

కిరణ్మయికి డాక్టరేట్ ప్రధానం

విశాలాంధ్ర -తిరుపతి : కుప్పం ద్రావిడ విశ్వవిద్యాలయం, గ్రంథాలయ సమాచార శాస్త్ర శాఖలో పరిశోధక విద్యార్థిని కిరణ్మయికి ద్రావిడ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి డా.పి.నాగేశ్వరరావు తెలిపారు. కిరణ్మయి కమ్యూనిస్ట్ పార్టీ నేపథ్యమున్న కుటుంబం నుండి వచ్చారు. ఈమె సీపీఐ సురవరం సుధాకర్ రెడ్డి తమ్ము ని కుమార్తే కాకుండా డా. కె. నారాయణ చెల్లెలు కుమారుడు, మాజీ నాయకులు డా. కిషోర్ సతీమణి. ఈమె విద్యార్థి దశలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. డా.అంజయ్య పర్యవేక్షణలో "అవేర్నెస్ అండ్ యూజ్ ఆఫ్ సోషల్ మీడియా ఫార్ స్కాలర్లీ కమ్యూనికేషన్ అమాంగ్ ది యూనివర్శిటీ ఫ్యాకల్టీ ఇన్ చిత్తూరు డిస్ట్రిక్, ఆంధ్రప్రదేశ్" అనే అంశపై పరిశో ధన గ్రంథం సమర్పించారు. ఈ సిద్ధాంత గ్రంథం సమకాలిన పరిశోధకులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని పలువురు పరిశోధక విద్యార్థులు, ఆచార్యులు ప్రశం సించారు. ఇదే అంశంపై కిరణ్మయి పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో పాల్గొని పరిశోధన పత్రాలను సమర్పించి అభినందనలు అందుకున్నారు. కిరణ్మయికి సీపీఐ సురవరం సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులు మరియు డా. కె. నారాయణ కుటుంబ సభ్యులు అభినందనలు తెలియ చేశారు.

పూర్వీకుల సమాధులను కూల్చేశారు

తాతముత్తాతల ఆస్తులను ఆకమ్రించుకున్నారు

విశాలాంధ్ర - రామచంద్రాపురం : తమ పూర్వికుల సమాధులను కూల్చివేసి తాత ముత్తాతల కాలంనాటి ఆస్తులు ఆక్రమించుకున్నారని రామచంద్రాపురం మండలం, సొరకాయల పాలెం గ్రామానికి చెందిన నారాయణస్వామి కుమారుడు వెంకట ముని కృష్ణయ్య కుమారుడు మధు ఆవేదన వ్యక్తం చేశారు.రామచంద్రపురం మీడియా కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పలు విషయాలను వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామానికి చెందిన మునుస్వామి కుమారుడు గిరిబాబు, సుబ్రమణ్యం, కుమార్తె మునెమ్మ అనేవారు తమ పూర్వికులు కు చెందిన సొరకాయల పాలెం రెవెన్యూ గ్రామ లెక్క దాఖల సర్వేనెంబర్ 130/3లో వున్న 0.64 సెంట్ల భూమి తమకు పూర్వకుల నుంచి సంక్రమించింద న్నారు. తమ తాత వెంకట్రాయులకి వెంకట్రామయ్య నారాయణ స్వామి కృష్ణయ్య రామయ్య అనే ముగ్గురు కుమారులు ఉండేవారని చెప్పారు.1958 వ సంవత్సరంలో నిర్వహించిన ఇండియన్ సర్వేలో పై వారికి నలుగురికి ఉమ్మడిగా పట్టా ఇచ్చారని తెలియజేశారు. అప్పటి నుంచి వారు అనుభవిస్తూ వారి తనంతరం వారి కుమారులైన మాకు అప్పగించారని చెప్పారు. సదరు భూమిని మేము తమ కుటుంబానికి మాత్రమే స్మశానంగా ఉపయోగించుకుం టున్నామన్నారు. అందులో మా తండ్రి నారాయణ స్వామి 1974లో, మా తల్లి వెంకటమ్మ 2004 లో మృతి చెందారని వారిని ఆ భూమిలోనే ఖననం చేసి , అక్కడ సమాధులు కూడా నిర్మించామ న్నారు. అయితే గ్రామానికి చెందిన మునుస్వామి కుటుంబ సభ్యులు తమకు ఆ భూమి పైన సర్వహక్కులు ఉన్నాయని అంటూ రాత్రికి రాత్రే సమాధులను పూర్తిగా కూల్చివేశారని ఆ స్థలాన్ని ఆక్రమించారని బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు. ఆ స్థలంలో కొంత భాగానికి పట్టాదారు పాసుపుస్తకాలు కూడా పొంది నట్లు ఆక్రమణదారులు చెబుతున్నారని తెలియజేశారు. ఈ విషయంపై చాలా సంవత్సరాలుగా అధికారులు చుట్టూ తిరుగుతున్నామని ఇప్పటివరకు న్యాయం జరగలేదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తమ బాధను ఆలకించి అన్ని విషయాలు పరిశీలించి న్యాయం చేయా లని కోరుతు న్నామన్నారు. తమ పూర్వికులు నుంచి సంక్రమిస్తున్న ఆస్తులను తమకు ఇప్పించవలసిందిగా కోరి ప్రార్థిస్తున్నామన్నారు.

శ్రీసిటీని సందర్శించిన చిన్మయ మిషన్ ఆధ్యాత్మిక గురువులు

విశాలాంధ్ర- సత్యవేదు : శ్రీసిటీ చిన్మయ సీబీఎస్ఈ పాఠశాలను విస్తరించి, మరింత ఉత్తమ ప్రమాణాల విద్యను అందించడం ద్వారా ఈ ప్రాంత విద్యాభివృద్ధికి సహకరించాలని చిన్మయ మిషన్ ప్రతినిధులకు శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి విజ్ఞప్తి చేశారు. చిన్మయ మిషన్ ఆధ్యాత్మిక గురువులు స్వామి మిత్రానంద (చెన్నై),స్వామి రఘువీరా నంద (విశాఖపట్నం),ఇతర తమ సంస్థ ప్రతినిధులతో కలసి బుధవారం శ్రీసిటీని సందర్శించారు.శ్రీసిటీ ఎండీ వారికి సాదర స్వాగతం పలికి, శ్రీసిటీ ప్రగతి,ప్రత్యేకతలు,కార్పొరేట్ సామాజిక బాధ్యత కార్యక్రమాలు, శ్రీవాణి ద్వారా చేపడుతున్నసాహిత్య ఆధ్యాత్మిక కార్యకలా పాల గురించి వివరించారు.ఈ సందర్భంగా ఏటా వంద శాతం ఉతీర్ణత సాధిస్తున్న శ్రీసిటీ లోని చిన్మయ విద్యాలయ స్థాయి సెక్షన్లు పెంచి ఈ ప్రాంత విద్యార్థులకు మరింత ఉత్తమ ప్రమాణాలు కలిగిన విద్యను అందించాలని ఎండీ కోరారు. పై అంశాలపై సానుకూ లంగా స్పందించిన స్వామీజీలు తప్పక వాటిని పరిశీలిస్తామన్నారు.శ్రీసిటీ పరిసరాలతో పాటు స్థానిక ఆరూరు సమీపంలోని శ్రీ ప్రస న్న వెంకటేశ్వర స్వామి ఆలయం చెరివిలోని శిధిలావస్థలో వున్న శ్రీ చెన్నకేశవ ఆలయాన్ని స్వామీజీలు సందర్శించారు. శ్రీసిటీ నర్సరీని సందర్శించి అక్కడ పచ్చదనాన్ని తిలకించారు. పారిశ్రామిక ప్రగతిని ప్రశంసించడంతో పాటు శ్రీసిటీ ఎండీ కృషిని అభినందించారు.

ఓడిఎఫ్ సర్వే నెలాఖరులోపు పూర్తి చేయాలి

సెక్రటరీలు,ఇంజనీర్ల సమావేశంలో ఎంపీడీవో చంద్రశేఖర్

విశాలాంధ్ర- సత్యవేదు: బహిరంగ మలమూత్ర విసర్జనను పూర్తిగా నిర్మూలించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం తీసుకొచ్చిన ఓడిఎఫ్ సర్వేను ఈనెలాఖరులోపు పూర్తి చేయాలని స్థానిక ఎంపీడీవో చంద్రశేఖర్ కోరారు.బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఓడిఎఫ్ సర్వేపై ఆయన పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ మిషన్లో భాగంగా ఓడిఎఫ్ రీ సర్వేను చేయాల న్నారు.మండలంలో 8300 మరుగుదొడ్లను గతంలో నిర్మించినట్టు ఆయన పేర్కొన్నారు.వీటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి వినియోగంలో ఉందా లేదా? సెప్టిక్ ట్యాంకు ఉందా? తదితరాం శాలను పరిగణలోకి తీసు కొని ఇందుకు సంబంధి ంచిన యాప్లో నమోదు చేయాలన్నా రు.ముఖ్యంగా ప్రతి పంచా యతీలోనూ పంచాయతీ సెక్రటరీలు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్ సమన్వయంతో ఓడిఎఫ్ సర్వేను పూర్తిచేయాలని ఆయన కోరారు.అలాగే ఫ్రైడే డ్రైడే లో భాగంగా డెంగ్యూ,డయేరియా,పారిశుధ్యం తదితర వాటిపై దృష్టి సారించాలని ఆయన పంచాయతీ సెక్రటరీలను ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సూర్యనారాయణ,ఈవో అండ్ ఆర్డి మునిరవికుమార్, పలు వురు పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

కొత్త కండ్రిగ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఎంఈఓ

విశాలాంధ్ర- సత్యవేదు: సత్యవేదు మండలం కొత్త మారికుప్పం పంచాయతీ పరిధిలోని కొత్త కండ్రిగ ప్రాథమిక పాఠశాలను ఎంఈఓ రవి సందర్శించారు. ప్రాథమిక పాఠశాల స్థాయిలో నలుగురే పిల్లలు అనే శీర్షికన విశాలాంధ్ర దినపత్రికలో బుధవారం వార్తా కథనం ప్రచురితమయ్యాయి.దీనిపై మండల విద్యాశాఖ అధికారి రవి స్పందించారు.కొత్త కండ్రిగ ప్రాథమిక పాఠశాల సందర్శించి ఐదు తరగతులకు నలుగురే పిల్లలు ఉండడంపై సంబంధిత ఉపాధ్యాయురాలను ఆరా తీశారు.ఇక్కడ పరిసర గ్రామాల్లో కొందరు పిల్లలు తమిళ మాధ్యమం చదువుకోడానికి తమిళనాడు పాఠశాలలో చేరడంతో ఈ పాఠశాలలో పిల్లల అడ్మిషన్ తగ్గిందని ఈ సందర్భంగా ఎంఈఓ రవి తెలిపారు.

సుబ్రహ్మణ్యంకు డాక్టరేట్ ప్రదానం

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటి పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ విభాగం పరిశోధక విద్యార్థ కె. సుబ్రహ్మణ్యంకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి ఎం. దామ్లా నాయక్ బుధవారం తెలిపారు. ప్రొఫెసర్ ఎన్. పద్మ పర్యవేక్షణలో " ఏ స్టడి ఆఫ్ - జాతి భేవ సప్త తాళ సహిత శత రాగ రత్న మాలిక ఆఫ్ శ్రీమాన్ తిరుమల నల్లాన్ చక్రవర్తి వేంకట నారాయణ చార్యులు " అనే అంశంపై పరిశోధక గ్రంథాన్ని వర్సిటికి సమర్పించినందుకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు వెల్లడించారు. సుబ్రహ్మణ్యంకు డాక్టరేట్ రావడం పట్ల పలువురు సంగీత కళాకారులు, ఆచార్యులు, ఎస్వీ సంగీత కళాశాల అధ్యాపకులు, పరిశోధకులు, అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులు, అభినందనలు తెలిపారు.

బలిజ కులస్తులచే అగ్నిగుండం ఉత్సవం జరిగేది

విశాలాంధ్ర - కార్వేటినగరం : గత 70 సంవత్సరాలకు పైగా ఆదివారం జరిగే శ్రీ తిరపతి దేవి ధర్మరాజు స్వామి అగ్నిగుండం ఉత్సవం బలిజ కులస్థలే చేసేవారని గటిక చలం అన్నారు. బుధవారం శ్రీ వేణుగో పాలస్వామి ఆలయ ఆవరణమునందు బలిజ కులస్తులు విలేకరుల సమావేశం నిర్వహించారు. గట్టిగా చలం మాట్లాడుతూ గతంలో 20 సంవత్సరాలు నా చేతుల మీదుగా ఆదివారం రోజున అగ్నిగుండం ప్రవేశం తోట విజయ లు నాయుడు కుమారులతో కలిసి చేసే వారమని తెలియజేశారు. అనంతరం కే ప్రసాద్ మాట్లాడుతూ రాజుల తర్వాత ఆ స్థాయిలో బలిజ కులస్తులు మంచి చెడ్డలు అన్ని విషయాలలో ముందుండి చూసుకోవడం ఆనవాయితీగా రావడంతో రాజులు ఆ కాలంలో ప్రకటించారన్నారు. నిన్నటి రోజున బలిజ కులస్తులు రౌడీయిజం సమంజసం కాదన్నారు. గాండ్ల కులస్తులు కు ఉభయం కావాలంటే దేవస్థానం ఆధ్వర్యంలో రెండు రోజులు చేస్తున్నారని అందులో ఒకరోజు తీసుకోవచ్చు అన్నారు. ఆర్ రాజశేఖర్ మాట్లాడుతూ గత 50 సంవత్సరా బలిజ కులస్తులు చేస్తున్నటువంటి పత్రాలు మా దగ్గర ఉన్నాయని, ఇదే గాండ్ల మిట్ట కూడలి వద్ద బలిజ కులస్తులు నివాసం ఉండేవారని తెలియజేశారు. బలిజ కులస్తుల మీద లేనిపోని ఆరోపణలు చేస్తే చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని బలిజ కులస్తులు హెచ్చరించారు. హేమాద్రి, లోకనాథ నాయుడు, సాయి, గిరి, కార్తీక్, మధు, గోపి తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి కేటాయింపులు బాబు దార్శనికతకు నిదర్శనం : ఈశ్వరవాక శివకోటీశ్వరరెడ్డి



విశాలాంధ్ర - చంద్రగిరి: కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి భారీ నిధులు కేటాయింపులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికతకు నిదర్శనమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్, రాష్ట్ర రైతు కార్యదర్శి ఈశ్వరవాక శివ కోటీశ్వర రెడ్డి పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్ లో ఏపీకి ప్రత్యేక నిధులు సాధించటానికి కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి భారీ నిధులు కేటాయించటంతో ఆయన బుధవారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. టిడిపి జనసేన బిజెపి నాయకులు ఉమ్మడిగా కలిసి కేంద్రం తో పలు విధాలుగా చర్చలు జరిపి రాష్ట్రాన్ని ఆదుకోవాల్సి ందిగా విన్నపాలు చేశారని ముఖ్యమంత్రి పలుమార్లు ఢిల్లీకి వెళ్లి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి కేంద్ర పెద్దలతో చర్చించి నిధుల మంజూరుకు కృషి చేశారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. రాజధాని అమరావతికి 15 వేల కోట్ల నిధులు కేటాయించారని దీంతో అమరావతి పరుగులు పెడుతుందని అలాగే పోలవరం పూర్త యితే రాష్ట్రం సస్య శ్యామలమవుతుందన్నారు. ఏపీలో పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పనకు ఆర్థిక సాయం ఇవ్వటం వల్ల పారిశ్రామిక అభివృద్ధి జరుగి తద్వారా నిరుద్యోగ యువతీ యువకు లకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. మహిళల అభివృద్ధికి మూడు లక్షల కోట్లు కేటాయించడం ఆనందదాయకమన్నారు. తమ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ఎన్డీఏ కూటమిలో భాగస్వామ్యులైనందుకు ఏపీకి మహర్దశ ప్రారంభమైం దని రాయలసీమ ఉత్తరాంధ్ర ప్రకాశం జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించటంతో పాటు విశాఖ-చెన్నై కారిడార్ కు ప్రత్యేక నిధుల కేటాయింపుతో రవాణా రంగం ఏపీలో అగ్రగామిగా నిలుస్తుందని శివ కోటీశ్వర రెడ్డి అభిప్రాయపడ్డారు. నిరుపేదలు, రైతులు, యువత, మహిళల అభివృద్ధికి ప్రత్యేక నిధుల కేటాయింపుతో పాటు ఏపీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన ప్రధాని నరేంద్ర మోధీ, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కు ఏపీ ప్రజల తరపున ఆయన హృదయపూర్వక కృతజ్ఞ తలు తెలిపారు. రాష్ట్ర ప్రజలు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడానికి పూర్తిస్థాయిలో ఆర్థిక సాయం చేయటానికి బడ్జెట్ రూపకల్పన చేసినట్లు పేర్కొన్నారు. గత వైయస్సార్ కాంగ్రెస్ పాలనలో రాజధాని ఏది అంటే చెప్పలేని పరిస్థితి నెలకొందని కేంద్రం మద్దతుతో అమరావతి నిర్మాణాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరుగులు పెట్టిస్తారని అన్నారు. పాలనాధ్యక్షుడు విజనరీ నాయకుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావటం వల్లనే భారీ నిధులను రాబట్టడం జరిగిందన్నారు. విచ్ఛిన్నమైన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి కూటమికి భారీ మెజారిటీ ఇచ్చిన రాష్ట్ర ప్రజలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చంద్రగిరి శాసనసభ్యులుగా ఎన్నికైన పులివర్తి నాని నెల రోజులలోపే తనదైన మార్కును చూపిస్తూ ప్రధాన సమస్యలైన గోవిందధామం, గుంతలమయమైన శ్రీవారిమెట్టు రహదారికి రోడ్డు నిర్మాణం, ఎన్నో ఏళ్లుగా ఆగిపోయిన ఆర్టీసీ బస్సులు పునఃప్రారంభించారని గతంలో శాసనసభ్యుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తుడా నిధులతో పనికిమాలిన బల్లలు వేశారే తప్ప చంద్రగిరి నియోజకవర్గానికి చేసింది శూన్యమని ఎద్దేవా వేశారు. చంద్రగిరి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపటానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్రమంత్రి నారా లోకేష్ ను కలిసి నిధులు రాబట్టటానికి కృషి చేస్తున్న చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని కృషి అభినందనీయమని పేర్కొన్నారు.

గుర్రం జాషువాకి ఘన నివాళి

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని సి.ఐ. టి.యు కార్యాలయంలో గుర్రం జాషువా 53 వ వర్ధంతి సభ బుధవారం గూడూరు కె.వి.పి. ఎస్ పట్టణ కమిటీ ఆధ్వ ర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి కె.వి.పి. ఎస్ పట్టణ కార్యదర్శి అడపాల ప్రసాద్ సభ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్షులు బాల సుబ్రమణ్యం మాట్లాడుతూ జాషువా సమాజంలో ని సామాజిక రుగ్మతలను తన కలం తో ఎదురు కొన్నారని కొనియాడారు. యువత జాషువా ఆశయాలను కొనసాగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జోగి శివకుమార్ యాదగిరి సి.ఐ. టి.యు నాయకులు శ్రీనివాసులు, సురేష్, పూట్టా శంకరయ్య, బి.వి.రమణయ్య, రామి రెడ్డి, పామంజి మణి, బి.చంద్రయ్య , శేఖరాచారి , డాక్టర్ చంద్ర హాస్ , ఎంబెటి చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సాయం చేయాలి: డాక్టర్ రోహిణి

విశాలాంధ్ర - గూడూరు : మనకు ఉన్నంతలో పేదలకు సేవా కార్యక్రమాలు చేసే మనస్తత్వాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని ఆంధ్ర మహిళా మండలి గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ రోహిణి అన్నారు . గూడూరు పట్టణంలోని ఓం శ్రీ సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలో మాజీ ఇన్నర్ వీల్ క్లబ్ గూడూరు శాఖ అధ్యక్షురాలు జీవని తండ్రి వర్ధంతి సందర్భంగా ఆంధ్ర మహిళా మండలి ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదాన కార్య క్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆంధ్ర మహిళా మండలి గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ రోహిణి మాట్లాడుతూ నేటి కార్యక్రమానికి దాతగా వ్యవహరిస్తున్న జీవని గత ఆరు సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురికి స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు . ఇదే తరహాలో తమ క్లబ్బుల్లో ఉన్న సభ్యులు పేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ తనూజ ,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మంచి ఆహారంతోనే ఆరోగ్యం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మంచి ఆహారంతోనే ఆరోగ్యం సాధ్యమని ది స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు విశాల చెప్పారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ది స్కూల్ లో బుధవారం 'ఫుడ్ ఫెస్టివ్' కార్యక్రమం జరిగింది. కిండర్ గార్డెన్ విద్యార్థులచే ఏర్పాటు చేసిన ఆహార పదార్థాలు ప్రదర్శనను విద్యార్థులు అందరూ తిలకించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు పి.విశాల మాట్లాడుతూ... ప్రస్తుత రోజుల్లో విద్యార్థి దశలోనే ఆహారపు అలవాట్లను గురించి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. బయట తయారు చేసే ఆహారపదార్థాలకు, జంక్ ఫుడ్స్ కు దూరంగా ఉండాలన్నారు. ఇంట్లో తయారు చేసిన ఆహారం మాత్రమే తినాలని వివరించారు. విద్యార్థులకు ఆహార పదార్థాలపై అవగాహన కల్పించేందుకే ఈ 'ఫుడ్ ఫెస్టివ్' కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో పలువురు విద్యార్థులకు మెడల్స్

విశాలాంధ్ర- సత్యవేదు: చెన్నైలో జరిగిన జాతీయ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో సత్యవేదు పట్టణంలోని పలు పాఠశాలకు చెందిన విద్యార్థులు కొందరు గోల్డ్ మెడల్స్,సిల్వర్ మెడల్స్ను కైవసం చేసుకున్నారు.చెన్నై మైలాపూర్ మౌంట్ ఫోర్డ్ ఇండోర్ స్టేడియంలో జూలై 21వ తేదీన ప్రధాన సాంకేతిక డైరెక్టర్ డాక్టర్ సి.సురేష్ పర్యవేక్షణలో జాతీయ కరాటే ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా మైలాపూర్ ఎమ్మెల్యే దా. వేలు,ఆర్కే ప్రొడక్ట్స్ సీఈవో కృత్తిక రాధాకృష్ణన్ హాజరయ్యారు.ఈ నేపథ్యంలో జాతీయ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో నేపాల్,భారత్, మలేషియా,శ్రీలంక దేశాలు చెందిన దాదాపు 1200 మంది విద్యార్థులు కరాటే పోటీల్లో పాల్గొన్నారు. ఈ క్రమంలో సత్యవేదు పట్టణంలో పలు పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు పలువురు మొదటి స్థానంలో నిలిచి మెడల్స్ సాధించారు.ఇందులో భాగంగానే గోల్డ్ మెడల్ సాధించిన వారిలో సత్యవేదు పట్టణం మాస్టర్ హై స్కూల్ విద్యార్థులు లక్షిక, ఆరిఫ్,ధావన్,యువశ్రీ, పవిత్ర,దలవాయ అగ్రహారం ప్రభుత్వ పాఠశాల కు చెందిన ప్రియ, కింగ్స్ స్కూలు జస్వంత్,ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన మోహిత్, శ్రీవిద్య కాన్సెప్ట్ స్కూల్ చెందిన సార్వేష్ కాగా సిల్వర్ మెడల్ సాధించిన వారిలో శ్రీవిద్య హై స్కూల్ కారుణ్య, మాస్టర్ స్కూలుకు చెందిన యువశ్రీ,పవిత్ర, కింగ్స్ స్కూలు నజియ తదితరులు ఉన్నారు.కరాటే పోటీల్లో సత్తా చాటిన కరాటే వీరులు అందరికీ ముఖ్య అతిథులు కృత్తిక రాధాకృష్ణన్ మెడల్స్ ను బహుకరించారు. అయితే కరాటే పై ఆసక్తి ఉన్న విద్యార్థులకు స్థానిక మాస్టర్ స్కూలు క్రీడా మైదానంలో నాల్గవ కరాటే బ్లాక్ బెల్ట్ కరాటే మాస్టర్ భువనేశ్వర్ గత కొంతకా లంగా శిక్షణ ఇస్తున్నారు.దీంతో జాతీయ కరాటే ఛాంపియన్షిప్ పోటీల్లో పలువురు విద్యార్థులు సత్తాను చాటు కోవడం జరిగింది.ఈ నేపథ్యంలో బుధవారం మాస్టర్ స్కూలు ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో మెడల్స్ సాధించిన కరాటే వీరులు విద్యార్థులు 5 మందిని మాస్టర్ స్కూల్ అధినేతలు చంద్రశేఖర్ రెడ్డి , శ్రీనివాసులు రెడ్డి, పలువురు ఉపాధ్యాయుల బృందం అభినం దించారు.ఇదే స్ఫూర్తి ముందు ముందు కొనసాగించాలని కోరారు.

తొమ్మిది కంకర టిప్పర్లు సీజ్

విశాలాంధ్ర– సత్యవేడు: సత్యవేడు పట్టణం చెన్నై మార్గంలో ఓవర్ లోడ్తో పోతున్న 9 కంకర ట్రిప్పర్లను తిరుపతి ఎన్ఫోర్స్మెంట్ విజిలెన్స్ అధికారులు సీజ్ చేశారు. ఎన్ఫోర్స్మెంట్ విజిలెన్స్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, రామకృష్ణ అధికారుల బృందం బుధవారం పట్టణంలోని చెన్నై మార్గంలో లోడింగ్తో వెళ్తున్న పలు వాహనాలను తనిఖీ చేశారు. ఈ నేపథ్యంలో కంకర లోడుతో ఆంధ్ర సరిహద్దు దాటుతున్న కంకర ట్రిప్పర్లను ఆపి రికార్డులను పరిశీలించారు. దీంతో ఓవర్ లోడింగ్ ఉన్న 9 కంకర ట్రిప్పర్లను విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు స్వాధీనం చేసుకొని ఆర్టీసీ గ్యారేజ్కి తరలించారు. ఎలాంటి జరిమానా లేకుండా ట్రిప్పర్లను బయటకు తీసుకువచ్చేందుకు కొందరు ప్రయత్నించిన ఫలించకపోవడంతో వెనుతిరిగినట్టు సమాచారం.

దారి సమస్యను పరిష్కరించండి

విశాలాంధ్ర-గంగవరం: గంగవరం పంచాయతీ లోని మారేడుపల్లె గ్రామానికి చెందిన దారి సమస్యను పరిష్కరించాలని బుధవారం గ్రామస్తులు మండల రెవెన్యూ డిప్యూటీ తహసీల్దార్ సహన కు వివరించి వినతిపత్రాన్ని అందించారు. గ్రామంలో నుండి గంగవరం మండలకేంద్రంతో బాటు పోలీసు స్టేషన్,కౌండిన్య నది, స్మశానవాటిక పశువైద్యశాల, తహసీల్దార్ కార్యాలయం, పాఠశాలలకు మరియు ఇతర ప్రదేశాలకు వెళ్లే ప్రధాన రహదారిని గ్రామానికి చెందిన ఓవ్యక్తి మూసివేసి ఇబ్బందులు కలిగిస్తున్నాడని, ఇదే సమస్యపై గత 2007వ సంవత్సరంలో కూడా తహసీల్దార్, పంచాయతీ సర్పంచ్ దృష్టికి తీసుకుని రాగా అప్పటి అధికారులు, పాలకులు చొరవతీసుకొని సమస్య పరిష్కారం చేసారు. కానీ ఈమధ్య అడ్డంగా రాతి స్తంభాలు నాటి రాకపోకలకు అంతరాయం కలిగించాడు. దీనిపై గ్రామస్తులు ప్రశ్నించగా అతను దుర్భాషలాడుతూ దౌర్జన్యం చేయబోయాడని గ్రామస్తులు ఆరోపించారు. కావున అధికారులు, పాలకులు చొరవతీసుకుని గ్రామానికి చెందిన దారిసమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు.

ట్రిబుల్ ఐటీకి సిరీన్ ఎంపిక

విశాలాంధ్ర – తిరుపతి : తిరుపతి ఆటో నగర్ ఆర్.జీ కాలనీ లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఇటీవల వెలువడిన ట్రిబుల్ ఐటీ ఫలితాలలో పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎస్ కే సిరీన్ నూజివీడు ట్రిబుల్ఐటీ కి ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీంద్రయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల నుంచి విద్యార్థిని సెలెక్ట్ అవ్వడం పట్ల సంతోషంగా ఉందని,తరగతి ఉపాధ్యాయులు పివిఎల్ రమాదేవి,జయ చంద్రారెడ్డి, ఉపాధ్యాయసిబ్బంది,తల్లిదండ్రులు షబానా,షేక్ షఫీ హర్షం తెలియజేశారు.

శివనాదపాలెం, నెల్లిమాని కండ్రిగ పంచాయతీలు అభివృద్ధి చేస్తా

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : పట్టణ సమీపంలోని శివనాదపాలెం పంచాయతీ, నెల్లి మాని కండ్రిగ పంచాయతీ అభివృద్ధి కి రోడ్లు ఏర్పాటు, కాలనీలో మౌలిక వసతులు పంచాయతీ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హామీ ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చిట్టత్తూరు పంచాయతీ మాజీ ఎంపీటీసీ వాసాల నాగరాజు మాట్లాడుతూ టిడిపి స్వర్గీయ మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో గ్రామీణ ప్రాంతాలు ఎంత అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు. బొజ్జల గోపాలన్న ఆలోచనలు సుధీర్ అన్న ఆలోచనలు గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి ధ్యేయంగా ఉన్నారని, పంచాయతీల అభివృద్ధి టిడిపి పార్టీతోనే సాధ్యమవుతుందని తెలిపారు. అలాగే పట్టణ సమీపంలోని శివనాదపాలెం పంచాయతీ నుంచి నెల్లిమాని కండ్రిగ గ్రామానికి రెండు కిలోమీటర్ల మేర రోడ్డు సమస్య ఉందని, అత్యవసర పరిస్థితుల్లో పట్టణానికి రావాలంటే రోడ్డు మార్గం సరిగా లేదని కావున ఎమ్మెల్యే స్పందించి రెండు కిలోమీటర్ల మేర ఉన్న తారు రోడ్డు ఏర్పాటు చేయాలని, అలాగే సిసి రోడ్లు, సైడ్ కాలువలు, వీధిలైట్లు ఏర్పాట్లు ప్రత్యేక దృష్టి సాధించాలని ఎమ్మెల్యే దృష్టికి మాజీ ఎంపీటీసీ వాసాల నాగరాజు తీసుకెళ్లారు. ఎమ్మెల్యే స్పందిస్తూ పంచాయతీ నిధుల ద్వారా నెల్లిమాన కండ్రిక గ్రామ అభివృద్ధికి పంచాయతీ నిధుల ద్వారా అభివృద్ధి పనులు చేపిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని పేర్కొన్నారు.

టిడిఆర్ బాండ్ల స్కాంపై విజిలెన్స్ విచారణ జరిపించాలి

సిఎంను కోరిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

విశాలాంధ్ర – తిరుపతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అసెంబ్లీలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కలిసి నియోజకవర్గ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్ళారు. స్విమ్స్ ఆస్పత్రిలో తెలుగుదేశం ప్రభుత్వం ప్రారంభించిన ప్రాణదాన పథకాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని ఎమ్మెల్యే సిఎంకు తెలిపారు. ప్రాణదాన పథకం నిలిచిపోవడంతో పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ప్రాణదాన పథకం ప్రారంభించాలని కోరారు. అలాగే స్మార్ట్ సిటీ పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు రాష్ట్ర వాటా కింద ఇవ్వాల్సిన 209.98 కోట్లను వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయలేదని సిఎం చంద్రబాబు నాయుడుకు ఆయన వివరించారు. స్మార్ట్ సిటీ పనులు పూర్తవడానికి రాష్ట్ర వాటా నిధులను వెంటనే విడుదల చేయాలని ఎమ్మెల్యే సిఎంను కోరారు. కాగా శ్రీవారి దర్శనాలను క్రమబద్ధీకరించి స్థానికులకు ఆఫ్ లైన్ టోకన్స్ ద్వారా స్పెషల్ ఎంట్రీ దర్శన సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. కాగా గత ఐదేళ్ళుగా డిజైన్ లకే పరిమితమైన కొత్త సెంట్రల్ బస్ స్టేషన్ నిర్మాణానికి ప్రభుత్వం చొరవ చూపేలా చర్యలు తీసుకోవాలని చంద్రబాబు నాయుడును ఎమ్మెల్యే కోరారు. సాధారణ ఎన్నికలకు ముందు వైసిపి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి, ఆయన కుమారుడు మాజీ డిప్యూటీ మేయర్ అభినయ్ రెడ్డిలు మాస్టర్ ప్లాన్ రోడ్లను నాణ్యత లేకుండా నిర్మించి టిడిఆర్ బాండ్ల జారీలో కోట్ల రూపాయల స్కాంకు పాల్పడ్డారని దీనిపై విజిలెన్స్ విచారణ జరిపించాలని ఆయన కోరారు. టిడిఆర్ బాండ్ల జారీలోనూ పక్షపాతంగా తండ్రీ, కొడుకులు వ్యవహరించి మెజార్టీ సభ్యులకు టిడిఆర్ బాండ్లు అందించలేదని ఆయన సిఎం దృష్టికి తీసుకెళ్ళారు. మాస్టర్ ప్లాన్ రోడ్ల వల్ల భూమి కోల్పోయిన ప్రతి ఒక్కరికీ టిడిఆర్ బాండ్లు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. మరోవైపు 2021 తిరుపతి పార్లమెంట్ ఉప ఎన్నికల సందర్భంగా చోటుచేసుకున్న దొంగ ఓట్ల కేసు విచారణను వేగవంతం చేసి దోషులకు శిక్ష పడేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని సిఎంను ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యే లేవనెత్తిన అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. పేర్కొన్నారని వివరించారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు పలు ప్రోత్సాహకాలు అందించారని వెల్లడించారు. పన్ను పరిధిలోకి వచ్చే వేతనజీవులకు శ్లాబులను మార్చడం ద్వారా ఏడాదికి రూ.17,500 లబ్ధి కలుగుతుందన్నారు. ఈ బడ్జెట్లో మార్కెట్లో నగదు ప్రవాహాన్ని పెంచేందుకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారని వివరించారు. జీఎస్టీ ప్రభుత్వానికి ప్రధాన ఆదాయ వనరుగా మారిందని చెప్పారు. యుపిఐ పేమెంట్ల ద్వారా వచ్చే ఆదాయాన్ని బట్టి వ్యాపార సంస్థలను జిఎస్టి పరిధిలోకి చేర్చే అవకాశం ఉందన్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగులు, ఇతర రంగాల్లోని ఉద్యోగులు, చిరు వ్యాపారులు, పెద్ద వ్యాపారవేత్తలకు వర్తించే పన్నులు, పన్ను మినహాయింపునకు ఉన్న మార్గాలను తెలియజేశారు. అనంతరం బడ్జెట్లోని ముఖ్యాంశాలను తెలియజేశారు.

108 లో ప్రసవం.. తల్లీబిడ్డ క్షేమం

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు: 108 వాహనంలో గర్భిణి మగ బిడ్డకు బుధవారం జన్మనిచ్చింది. వివరాల్లోకి వెళ్తే మహాదేవ మంగళం గ్రామానికి చెందిన హరితకు ప్రసవం నొప్పులు రావడంతో 108కు కాల్ చేశారు. పాలసముద్రం 108 సిబ్బంది వెంటనే స్పందించి అక్కడికి చేరుకొని ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి వాహనంలో తరలిస్తుండగా మార్గమధ్యంలో నొప్పులు ఎక్కువ కావడంతో వాహన ఈఎంటి ప్రశాంత్ పీఎం మురుగయ్య వాహనంలోనే వైద్యం అందించి సుఖ ప్రసవం చేశారు. దీంతో తల్లి బిడ్డ క్షేమంగా బయటపడ్డారు.

ఆటల పోటీలు నిర్వహించిన ఎంఈఓలు

విశాలాంధ్ర-పలమనేరు: ప్రభుత్వం ఆదేశాల మేరకు శిక్ష సప్తాహ్ పేరుతో పాఠశాలల్లో రోజుకు ఒక కార్యక్రమం పేరుతో ఈనెల 22 నుంచి 29వ తేదీ వరకు వారం రోజులు పాటు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో భాగంగా పలమనేరు మండల విద్యాశాఖ అధికారులు పి.లీలారాణి, సి.బాల సుందరం ఆధ్వర్యంలో జడ్పిహెచ్ఎస్ దొడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో ఈ శిక్ష సప్తాహ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ డే అయినందున బుధవారం అన్ని తరగతుల వారికి అన్ని రకాల ఆటలు పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం నందు విద్యార్థిని విద్యార్థులు ఆనందంతో, ఉత్సాహంతో పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని అన్ని పాఠశాలల్లో ఈ కార్యక్రమానికి రోజువారీగా ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం ఖచ్చితంగా నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ దొడ్డిపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నేతాజీ, ఉపాధ్యాయులు, సిఆర్పిలు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పందుల బెడద తొలగించండి సారూ

విశాలాంధ్ర – తడ: తడ మండల పరిధిలోని పలు పంచాయతీల్లో పందుల సమస్య ఎక్కువ కావడంతో ప్రజలు ఇబ్బందులు పడు తున్నారు. ముఖ్యంగా తడ, తడ కండ్రిగ గ్రామాల్లోని ఓబాలమ్మ గుడి సమీపంలో, మదీనా కాలనీ, కారురు, కొండూరు లాంటి పంచాయతీ ప్రాంతాల్లో పందులు చెత్త కుండీల వద్ద, మురికి కాలువలు, గ్రామ వీధుల్లో స్వైరవిహారం చేయడంతో పారిశుధ్యం అధ్వానంగా మారి దోమలు విజంభిస్తున్నాయి. అసలే వర్షాకాలం కావడంతో దోమల కారణంగా అంటురోగాలు సోకే అవకాశం ఉందని భయాందోళనలతో పందులు సంచరించే ప్రదేశాల్లోని ప్రజలు కాలం వెళ్లబుచ్చుతున్నారు. గతంలో అధికారులు పందుల పెంపకం దారులకు ఊరికి దూరంగా పందులను వుంచాలని హెచ్చరికలు జారీ చేశారు. అయితే గత కొన్ని నెలలుగా దూరంగా ఉన్నట్లే వున్న పందుల మంద మళ్లీ మామూ లుగానే గ్రామాల మధ్య వదిలేస్తున్నారు. రాత్రి వేళ్లల్లో, తెల్లవారు జామున పందులను వీధుల్లో కాపరులు వదిలి వెళ్తున్నా రు.ఈ పందుల మందల వల్ల పేరుకు పోయిన చెత్త దంపులు వుండే ప్రదేశాలకు చేరి చెత్తను కలబెట్టడం తో పాదచారులు చెత్త నుండి వచ్చే దుర్వాసనకు ముక్కు మూసుకుని వెళ్లే పరిస్థితి ఏర్పడుతుందని స్థానికులు వా పోతున్నారు. ఇప్పటికైనా ఆయా పంచాయతీ అధికారులు స్పందించి పందులను ఊరికి దూరంగా తరలించాలని ప్రజలు కోరుతున్నారు.

చదువుకు పేదరికం అడ్డు కాదు

విశాలాంధ్ర – చంద్రగిరి: చదువుకు పేదరికం అడ్డు కాదే కాదని ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రభుత్వం, ఇటు దాతలు తమ చదువులకు సహాయ సహకారాలు అందిస్తారని పిఎల్ఆర్ క్యాండీ యజమాని లక్ష్మీనాథ్ రెడ్డి తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరమునకు గాను, చంద్రగిరి బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, ప్రథమ సంవత్సరం చదివి, అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులకు రెడ్డివారి లక్ష్మీనాథ్ రెడ్డి తండ్రి స్వర్గీయ లక్ష్మణరెడ్డి జ్ఞాపకార్థం ఒక్కొక్కరికి రూ.1500 ల చొప్పున 7 మందికి రూ.10,500 లను ప్రోత్సాహక నగదుగా బహూకరిం చారు. అలాగే ద్వితీయ స్థానం సాధించిన 7 మంది విద్యార్థినులకు ఒక్కొక్కరికి రూ. 1000 చొప్పున రూ.7000 విద్యలో రాణించే విద్యార్థులకు తన వంతు సహాయ సహకారాలు అందించటానికి తాను ఎల్లవేళలా ముందు ఉంటానని లక్ష్మీనాథ్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమలో కళాశాల ప్రిన్సిపాల్ జి.రాజశేఖర్ రెడ్డి, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

పాకాల గ్రామపంచాయతీ వేలం వాయిదా

విశాలాంధ్ర-పాకాల : పాకాల గ్రామ పంచాయతీలో బుధవారం నిర్వహించిన బహిరంగ వేలం వాయిదా పడింది. స్థానిక పట్టణంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆగస్టు నెల నుండి మార్చి31వతేదీ వరకు వారపు సంత, దినసరి మార్కెట్, ప్రైవేట్ బస్ స్టాండ్, జంతువధశాలల వసూలు, అద్దె గదులు, చింత చెట్లు, కొబ్బరి చెట్ల పల సాయంల కొరకు నిర్వహించిన బహిరంగ వేలంలో పంచాయతీకి అధిక ఆదాయాన్ని సమకూర్చే వారపు సంత, దినసరి మార్కెట్, ప్రైవేట్ బస్టాండ్, జంతు వధశాలల వసూలు కొరకు పంచాయతీ వారు నిర్ణయించిన ప్రాథమిక ధర హెచ్చుగా ఉండడంతో వేలంలో పాల్గొనడానికి గుత్తేదారులు ఆసక్తి కనపరచలేదు. దీంతో వాటిని వాయిదా వేస్తున్నట్లు పంచాయతీ కార్యాలయ నిర్వహణాధికారిణి మోతీ తెలిపారు. కాగా చింత చెట్ల ఫల సాయం 3500 రూపాయలు, కొబ్బరి చెట్ల ఫల సాయం 3600 రూపాయలకు గుత్తేదారులు దక్కించుకున్నారు. పంచాయతీ అద్దె గదులుమొదటి గదికి నెలకు 3750 రూపాయలు, రెండవ గది నెలకు 3150 రూపాయలు మూడవ గది నెలకు 4150 రూపాయలు చొప్పున గుత్తేదారులు దక్కించుకున్నారు. వేలం పాట నిలిచిపోయిన వాటి విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి సూచనలతో తదుపరి వేలం నిర్వహిస్తామని పంచాయతీ కార్య నిర్వహణాధికారిణి మోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కస్తూరి, ఉపసర్పంచ్ ప్రకాష్ రెడ్డి, మరియు గుత్తేదారులు పాల్గొన్నారు.

తెలుగు సభాపతికి ధన్యవాదములు తెలిపిన తులసినాథం నాయుడు



విశాలాంధ్ర-పలమనేరు: ఆంధ్రప్రదేశ్ శాసన సభలో కార్యకలాపాలు తెలుగులో నిర్వహించాలని సభాపతి అయ్యన్న పాత్రుడు నిర్ణయించడం పట్ల తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి.తులసినాథం నాయుడు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదములు తెలియచేస్తున్నట్లు తెలిపారు. ఇదే స్ఫూర్తితో గ్రామ సచివాలయం నుండి రాష్ట్ర సచివాలయం వరకు కార్యకలాపాలు తెలుగులో నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలి

విశాలాంధ్ర-పుంగనూరు: మండలంలోని గ్రామాల్లో ఉన్న సమస్యలు పరిష్కారం కోసం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి గ్రామ పర్యటన చేపట్టడం జరిగింది. అందులో భాగంగా బుధవారం రోజున మండలంలోని మంగళం పంచాయతీలో ఆయన పర్యటించడం జరిగింది గ్రామాల్లో ఉన్న పలు సమస్యలు గుర్తించి సమంతా అధికారులకి తెలియజేసి పరిష్కరించాలని సూచించారు అదేవిధంగా గ్రామంలో ఉన్న సచివాలయంలోకి వెళ్లి సచివాల అధికారులతో సమావేశమై సచివాలయానికి ప్రజల రూపంలో వచ్చే వినూతులకు ఎప్పటికప్పుడు అధికారులు పరిష్కారం చూపాలని కోరడం జరిగింది అదేవిధంగా పంచాయతీ పరిధిలో ఉన్న ఏ సమస్య అయినా సరే పరిష్కరించడం కోసం అధికారులు కృషి చేయాలని కోరుతున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్ డి టోకెన్ల కౌంటర్లు తనిఖీ

విశాలాంధ్ర – తిరుపతి: తిరుపతిలో శ్రీవారి భక్తుల కోసం టీటీడీ కేటాయిస్తున్న టైం స్లాటెడ్ సర్వదర్శనం (ఎస్ఎస్ డి) టోకెన్ల కౌంటర్లను జేఈఓ (విద్యా, ఆరోగ్యం) బుధవారం సాయంత్రం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జేఈవో శ్రీనివాసంలోని ఎస్ఎస్ డి టోకెన్ల జారీ కౌంటర్లు, క్యూ లైన్లను పరిశీలించారు. అనంతరం విష్ణు నివాసంలోని గదుల కేటాయింపు, ఎస్ఎస్ డి టోకెన్ల కౌంటర్లను, క్యూ లైన్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. జేఈఓ వెంట టీటీడీ సిఈ నాగేశ్వరరావు, రవాణా విభాగం జిఎం శేషారెడ్డి, విజిఓ బాలిరెడ్డి, ఈఈ కృష్ణారెడ్డి, డిప్యూటీ ఈవోలు పార్వతి, భారతి తదితరులు ఉన్నారు.

ప్రతి ఫిర్యాదును క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలి

కమిషనర్ అరుణ

విశాలాంధ్ర –చిత్తూరు: ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్), కలెక్టరేట్ ద్వారా అందే ఫిర్యాదులు, డయల్ యువర్ ఎమ్మెల్యే కార్యక్రమంలో అందే ఫిర్యాదులు, ఇతర వినతులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారించి. పరిష్కరించాలని కమిషనర్ అరుణ నగరపాలక అధికారు లను ఆదేశించారు. బుధవారం నగరపాలక కార్యాలయంలో పీజీఆర్ఎస్, డయల్ యువర్ ఎమ్మెల్యే, కలెక్టరేట్ ఫిర్యాదులు, ఇతరత్రా వినతులను పరిష్కరిస్తున్న తీరు, ఎండార్స్మెంట్, రిపోర్టింగ్ విధానంపై సంబంధిత విభాగాల అధికారు లు, వార్డు కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ ఫిర్యాదులను 24 గంటల్లో క్షేత్రస్థాయి విచారణ పూర్తి చేయాలని, సంబంధిత వార్డు కార్యదర్శులతో పాటు సంబంధిత అధికారులు అర్జీదారులను కలిసి సమస్యపై చర్చించి పరిష్కరించాలన్నారు. ప్రతి సమస్యకు సంబంధించి క్షేత్ర విచారణ, పరిష్కరించిన తీరు, అర్జీదారుని ఫీడ్ బ్యాక్ తప్పనిసరిగా సమర్పించాలన్నారు. ఇంజనీ రింగ్, ప్రజారోగ్య విభాగం, రెవిన్యూ, టౌన్ ప్లానింగ్, మెప్మా శాఖలకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులు, పరిష్కరించిన తీరును, రిపోర్టులను పరిశీలించారు. ఎండార్స్మెంట్, రిపోర్టింగ్ విధానంపై పలు సూచనలు చేశారు. పరిష్కరించదగిన సమస్యలను కచ్చితంగా పరిష్కరించాలని, లేని వాటిని సరైన కారణాలతో అర్జీదారునికి తెలియపరచాలన్నారు. ప్రజా సమస్య పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ఈ విష యంలో ఎక్కడా జాప్యం జరగరాదన్నారు. సమావేశం లో సహాయ కమిషనర్ రామకృష్ణుడు, ఎంహెచ్ఓ డా. అనిల్ కుమార్ నాయక్, ఎంఈ గోమతి, ఇతర అధికారులు, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

అక్కరపాకలో విద్యుత్ పనులు

విశాలాంధ్ర-దొరవారిసత్రం: పగలే వెన్నెల అంటూ విశాలాంధ్ర జాతీయ దినపత్రికలో ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ వార్తకు స్పందించిన దొరవారిసత్రం విద్యుత్ శాఖ ఎఈ జగదీశ్వర్ వారి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి మునికృష్ణయ్య గ్రామంలో మర్మతులకు గురైన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ను మార్చారు. అనంతరం వీధులలో వీధి దీపాలు ఆపడానికి అక్కడక్కడా ఫేజ్ కంట్రోల్లను ఏర్పాటు చేశారు.

ముక్కంటి హుండీ ఆదాయం రూ.2.23 కోట్లు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ హుండీ ఆదాయం రూ.2,23,73,531లు వచ్చింది. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్ వీఎస్ఎన్ మూర్తి పర్యవేక్షణలో బుధవారం హుండీ ఆదాయం లెక్కించారు. ప్రధాన హుండీలతో పాటు పరివార దేవతల వద్ద ఉన్న హుండీల ద్వారా పై ఆదాయంతో పాటు 124 గ్రాముల బంగారం, 677.4కిలోల వెండి, 183 విదేశీ కరెన్సీ నోట్లు వచ్చాయి. ఈ ఆదాయం గత నెల 19వ తేదీ నుంచి 35రోజుల వ్యవధిలో వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

శాంతిభద్రతలు కాపాడాలని జగన్ ఢిల్లీలో నిరసన తెలపడం విడ్డూరం

టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురవారెడ్డి

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి: రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు పరిపాలనలో 36 హత్యలు జరిగాయని, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడాలని ఢిల్లీలో నిరసన తెలపడంపై విడ్డూరంగా ఉందని టిడిపి నాయకులు ఖండించారు. శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు మీడియా సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డి మాట్లాడు తూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం గత 50 రోజులుగా ఈ రాష్ట్రంలో ప్రశాంతంగా సాగిస్తుంటే జగన్మోహన్ రెడ్డి మరి రాష్ట్రంలో 36 హత్యలు జరిగాయని అబద్ధపు ప్రచారం చేస్తూ దేశ రాజధాని ఢిల్లీలో జగన్మోహన్ రెడ్డి నిరసన తెలుపుతూ ఉండడాన్ని తీవ్రంగా ప్రజల తరఫున తెలుగుదేశం పార్టీ తరఫున ఖండిస్తున్నాం అన్నారు. అసలు జగన్మోహన్ రెడ్డికి ప్రజాస్వామ్య గురించి మాట్లాడే అర్హత లేదని, గతంలో ఐదు సంవత్సరాలు పరిపా లన జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అటవీక విధ్వంం కర విధానాలతో పరిపాలన సాగించి, రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పెట్టి వేలాదిమంది పై అక్రమ కేసులు పెట్టి, వందలాదిమందిని జైలుకు పంపిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి. వీరికి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని తీవ్రంగా ఖండించారు. ఏ విధంగా గత ఐదు సంవత్సరాలలో రాష్ట్రంలో జరిగినటువంటి హత్యలు, అక్రమ అరెస్టులు వారి విధానాలపై పూర్తి శ్వేత పత్రాన్ని విడుదల చేయాల్సి న బాధ్యత జగన్మోహన్ రెడ్డి వారి శాసనసభ్యులు పై ఉందన్నారు. ఈరోజు రాష్ట్రంలో ప్రజాస్వామ్య వ్యవస్థలు గాడిన పెట్టి చంద్రబాబు నాయుడు ప్రజాస్వామ్యతంగా కూటమి ప్రభుత్వాన్ని నడపడం నిదర్శనమే జగన్ మోహన్ రెడ్డి పరామర్శల పేరుతో ప్రజల్లోకి వెళ్తున్నారనేదానికి నిదర్శనం అన్నారు. రాజ్యాంగ వ్యవస్థలైన న్యాయవ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థ, శాసన వ్యవస్థ, మీడియా వ్యవస్థ వీటన్నిం టిని జగన్మోహన్ రెడ్డి అధికారం ఉన్న రోజుల్లో విధ్వంసం చేయడం మనమంతా చూశాం. అదేవిధంగా ఈరోజు రాష్ట్రంలో ఎలాంటి శాంతి భద్రతల సమస్య లేకపోయినా వినుకొండలో వైసీపీకి చెందిన ఇరువురు వ్యక్తుల మధ్య గంజాయి ముత్తులో దాడి చేసి చంపబడితే, అది ఏదో రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవు అని గవర్నర్ ని కలిసి రాష్ట్రపతి పాలన కోరడం జగన్మోహన్ రెడ్డి దివాళ కోరుతనానికి నిదర్శనం అన్నారు. జగన్మోహన్ రెడ్డి వారి శాసనసభ్యుల ఐదేళ్ల పరిపాలనలో రాజకీయ పక్షాలను నోరు తెరిస్తే అణిచివేయడం, అక్రమ కేసులు నమోదు చేయడం, జైలుకు పంపడం నిదర్శనమే.. శ్రీకాళహస్తిలో కూడా మాలాంటి బీసీ నాయకులను జగన్ మోహన్ రెడ్డి, అప్పటి శాసనసభ్యుడు మధుసూదన్ రెడ్డి జైలుకు పంపడం వాస్తవం కాదా అని జగన్ మోహన్ రెడ్డిని నిలదీస్తున్నామన్నారు. ఢిల్లీలో నిరసన తెలుపుతున్న జగన్మోహన్ రెడ్డిని ఆ 36 చేయబడ్డ వారి పేర్లు ఇమ్మని నేషనల్ మీడియా కోరడంతో జగన్ మోహన్ రెడ్డి తెల్ల మొఖం వేశారన్నారు. చంద్రబాబు నాయుడు గత మాసం లో సామాజిక పింఛన్లు 4400 కోట్లు, ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీకుని జీతాలు అందించడం చూసి ఓర్వలేని జగన్మోహన్ రెడ్డి, తన ఉనికిని కాపాడుకోవడం కోసం రాష్ట్రంలో శాంతి భద్రత లేవని ఢిల్లీలో నిరసన తెలపడాన్ని రాష్ట్ర ప్రజల తరఫున ప్రజాస్వామ్యాన్ని కాంక్షించే వర్గాల తరఫున తెలుగుదేశం పార్టీ తరఫున జగన్మోహన్ రెడ్డి వ్యవహార శైలి ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి 2019 నుండి 2024 వరకు ప్రజలపై రాజారెడ్డి రాజ్యాంగాన్ని, పులివెందుల పంచాయతీని దిద్దాలని ప్రయత్నించి, అంబేద్కర్ రాజ్యాంగానికి తిలోదకాలు ఇచ్చి, అటు విధ్వంశకర ఆటవిక ప్రజాస్వామ్య విధానాలతో సైకో పరిపాలన కొందరూ పోలీసుల అధికారుల అండతో పేట్రేగి ప్రజలను రాజకీయ పక్షాలను ఇబ్బందులు పెట్టి రాజ్యాంగ వ్యవస్థల్ని విధ్వంసం చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి. ఇటువంటి వ్యక్తికి ప్రజాస్వామ్యం గురించి అడిగే అర్హత లేదని, ప్రజాస్వామ్యం కోసం ఢిల్లీలో ధర్నా చేసే నైతిక అర్హత లేదని తెలుగుదేశం పార్టీ తరపున ప్రజల తరఫున హెచ్చరిస్తున్నామన్నారు. కేంద్ర బడ్జెట్ లో కూడా చంద్రబాబు నాయుడు పై ఉన్న నమ్మకంతో ఈ రాష్ట్రం కోసం రాజధాని కోసం 15 వేల కోట్ల రూపాయలని కేటాయించడం, పోలవరాన్ని పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం, వెనుకబడిన రాయల సీమ, ఉత్తరాంధ్ర, ప్రకాశం జిల్లాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయడానికి జీర్ణించుకోలేని జగన్మోహన్ రెడ్డి తన చేతగాని ఐదు సంవత్సరాల పాలనలో ఎలాంటి నిధులు సాధించకపోవడం తదితర అంశాల పై ప్రజల దృష్టి మరల్చడానికి రాష్ట్రంలో శాంతి భద్రతలు లేవని ఢిల్లీలో నిరసన తెలపడం వారి రాజకీయ దివాలా కోరు తనానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ తెలుగు రైతు జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, జిల్లా యువత అధికార ప్రతినిధి రాఘవుల యాదవ్, పార్లమెంట్ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి కేకే రమణ, మండల బీసీ సెల్ అధ్యక్షులు మునయ్య, పార్టీ బీసీ నాయకులు మురళి యాదవ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఏఐకేఎంఎస్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడిగా ఉమాపతి నాయుడు ఏకగ్రీవ ఎన్నిక

విశాలాంధ్ర-పలమనేరు: ఇటీవల బంగారుపాళ్యం మండలంలో జరిగిన మామిడికాయల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులుప్రభాకర్ రెడ్డి, ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు రామిశెట్టి వెంకయ్య సమక్షంలో ఏఐకేఎంఎస్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులుగా ఏ ఉమాపతి నాయుడును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. అందులో భాగంగాబుధవారం సాయంకాలం స్థానిక గ్రంథాలయం వద్ద అతని మిత్రబృందం పూల హారం వేసి శాలవాకప్పి ఉమాపతి నాయుడు కు ఘనంగా సన్మానించారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఉమాపతి నాయుడు మాట్లాడుతూ... ఉమ్మడి జిల్లాల రైతులకు సమస్యలు ఉంటే తన దృష్టికి తెలిపినచో తాను అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించడానికికృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలోమిత్ర బృందంసభ్యులైన గోవర్ధన్, గణేష్, శ్యామ్, ధన శేఖర్, గోవిందు, చిట్టి, సుదర్శన్ బాలాజీ, గ్రంథాలయ అధికారి హేమంత్ కుమార్, సిద్దారెడ్డి, ఖాదర్ వల్లి, అనిల్, మా భాష, చంద్రబాబు, సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య పరికరాలు వినియోగించండి

విశాలాంధ్ర-వెదురుకుప్పం: గ్రామాలలో పారిశుధ్యం కోసం ప్రభుత్వం అందజేసిన ఫాగింగ్,వ్యాకుమ్ క్లినర్ పరికరాలు తప్పని సరిగా వాడుకలోకి తీసుకురావాలని ఎంపిడిఓ వరప్రసాద్ అన్నారు. ఈనెల 24 న విశాలాంధ్ర దినపత్రిక లో "పాన్నుపై పారిశుధ్యం" అనే శీర్షికలో వార్త ప్రచురితమైన విషయం విదితమే.ఈ నేపధ్యంలో బుధవారం మండల పరిషత్ కార్యాలయం సమావేశం హాలు లో పంచాయతీ కార్యదర్శులు,సచివాలయ సిబ్బందితో ఎంపిడిఓ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షలు రూపాయిలు ఖర్చు చేసి అందించిన పరికరాలు వాడుకలోకి తీసుకు రాకపోవడం పై సిబ్బంది పై మండిపడ్డారు. అన్ని గ్రామ పంచాయతీ లలో పర్యటించి పరికరాలు పనితీరు పరిశీలిస్తామని అన్నారు.పరికరాల విషయంలో నిర్లక్ష్యం వహించిన సిబ్బంది పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొన్ని పంచాయతీల నుంచి పరికరాలు కార్యాలయానికి తెప్పించి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి పురుషోత్తం, పంచాయితీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

117 జీవో ను రద్దు చేయండి

విశాలాంధ్ర-వెదురుకుప్పం: 117 జీవోను రద్దుచేసి ప్రభుత్వ పాఠశాలలలో తెలుగు, ఇంగ్లీషు రెండు మీడియం లలో పాఠశాలలను నిర్వహించాలని, ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న 3,4,5 తరగతులను ప్రాథమిక పాఠశాలల్లోనే నిర్వహించి ఉన్నత పాఠశాలలో 6 నుండి 10వ తరగతి వరకు నిర్వహించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు మాదన్మోహన్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12 వ పీఆర్సీ కి సంబంధించి 30 శాతం మధ్యంతర భృతి వెంటనే ప్రకటించాలని అన్నారు.12 వ పీఆర్సీ ఆలస్యం కాకుండా కమిషనర్‌ను నియమించి ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలన్నారు. సిపిఎస్‌ను రద్దుచేసి ఓపిఎస్‌ను అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న పీఎఫ్ రుణాలు మంజూరు చేయాలని ఉపాధ్యాయుల పీఎఫ్ అకౌంట్లు లో పొందుపరచి ఖాతాలలో వారి మొత్తాలను జమ చేయాలని, రుణాలు మంజూరు చేయుటకు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎస్టీయూ రాష్ట్ర నాయకులు హేమ చంద్రారెడ్డి మాట్లాడుతూ తల్లికి వందనం కార్యక్రమం ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లల తల్లులకే వర్తింపచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్టీయూ వెదురు కుప్పం మండల శాఖ అధ్యక్షులు సుభాష్, ప్రధాన కార్యదర్శి న్యామ్ తుల్లా పాల్గొన్నారు.

రాయితీతో పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీకి సిద్ధం

విశాలాంధ్ర-దొరవారిసత్రం: దొరవారిసత్రం మండల పరిధిలోని గ్రామాలలో ఉన్న రైతులు ప్రభుత్వం అందిస్తున్న పచ్చిరొట్ట విత్తనాలను వినియోగించుకోవాలని మండల వ్యవసా యాధికారిణీ జ్యోతిమైయి అన్నారు. దొరవారిసత్రం మండలానికి గాను 620 క్వింటాల జీలగలను ప్రభుత్వం అందిం చింది. ఈ జీలగలు దొరవారిసత్రం మండల పరిధిలో ఉన్న రైతు సేవా కేంద్రాలకు పంపిణీ చేశామన్నారు. ఒక్కోరికి 5 ఎకరములకు మాత్రమే ప్రభుత్వం రాయితీలో జీలగలను అందింస్తున్నారు. కేజి 88రూ విలువగల జీలగలను ప్రభుత్వం రాయితీలో 44 రూపాయిలకే కేజి జీలగలను అందింస్తుందన్నారు. ఎవరికైతే జీలగలు కావాలో ఆ రైతులు వారికి సమీపంలో ఉన్న రైతు సేవా కేంద్రాలకు వారి ఆధార్ కార్డు,పోలం పాసుబుక్ జీరాక్స్‌లను తీసుకోని వెళ్లి జీలగలను తెచ్చుకోవాలన్నారు. ఒక్కోక్క ఎకరాకి 10 కేజీలను వేసుకోవాలని ఆమె సూచించారు. రైతులకు సలహాలు, సూచినాలు కావాలంటే ఆమెను సంప్రదించాలని వారు కోరారు.

జగన్ డ్రామాలు ప్రజలు నమ్మరు

చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాదరావు

విశాలాంధ్ర - చిత్తూరు : మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి డ్రామాలను ప్రజలు నమ్మరని చిత్తూరు ఎంపీ ప్రసాదరావు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి సీఎం హోదాలో అప్పట్లో ఏపీ అభివృద్ధి కోసం ఢిల్లీలో ధర్నా చేసుంటే బాగుండదని పేర్కొన్నారు ఆంధ్రప్రదేశ్ ప్రజలను పక్కదోవ పట్టించేందుకే మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఢిల్లీలో ధర్నాలు చేస్తూ నాటకాలకు తరతీసార న్నారు. ఆయన డ్రామాలను ప్రజలు నమ్మరని చెప్పారు. ఏపీలో శాంతి భద్రతలు నశించాయంటూ దేశ రాజధాని ఢిల్లీ కేంద్రంగా మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డి చేపట్టిన ధర్నాను తప్పు పట్టారు. వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డికి రాజ్యాంగంతో పాటు, ప్రజా స్వామ్య విలువల పై గౌరవం లేదన్నారు. అందువల్లే ఆయన ముఖ్యమంత్రిగా పని చేసిన ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులో లేవన్న విషయాన్ని జగన్ గుర్తించాలన్నారు. ఆయన నియంత్రత్వ పోకడలవల్లే, పేద ప్రజలు ఎన్నో కష్టాలు చెవి చూశారని గుర్తు చేశారు. ఇప్పుడు ఢిల్లీలో, నిరసనకు దిగి ఆంధ్రప్రదేశ్లో ప్రజలకు భద్రత లేదంటూ ఆరోపణ చేయడం విడ్డూరంగా ఉందని తెలిపారు.

పశు పోషణ, పాడి పరిశ్రమల ద్వారా మంచి లాబాలు

జాయింట్ డైరెక్టర్ రవికుమార్

విశాలాంధ్ర-దొరవారిసత్రం: పశువులకు కృతిమ గర్భదారణ ద్వారా పెయ్యి దూడ లను ఉత్పత్తి చేయవచ్చు అని తిరుపతి జిల్లా జాయింట్ డైరెక్టర్ రవికుమార్ అన్నారు. బుధవారం దొరవారిసత్రం మండల పరిధిలోని ఉచ్చూరు గ్రామంలో ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్సా శిబిరాని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ రవికుమార్ మాట్లాడు తూ పశు పోషణ, పాడి పరిశ్రమలు ద్వారా మంచి లాబాలను పొంద వచ్చు అన్ని రైతులకు అవగాహన తెలిపారు. పశు గణాభివృద్ధి సంఘం కార్యదర్శి సోమయ్య రైతులతో మాట్లాడుతూ మేలు జాతి పశు వృద్ధికి లింగ నిర్ధారిత వీర్యం ద్వారా కృత్రిమ గర్భదారణ చేసి ఉమ్మడి నెల్లూరు జిల్లాలో 6000 పేయ్యి దూడలను అభి వృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేయాలన్ని అధికారులను ఆదేశించారు. దీంతో భాగం గానే ఈ కృతిమ గర్భదారణ కలిగే ప్రయోజనాలను రైతులకు తెలిపారు. ఈ శిబిరములో 81 పశువులకు పరిశీలిం చారు. అనంతరం వివిధ రకాల మందు లను ఉచితంగా పంపిణీ చేశారు. అదే విధంగా ప్రతి రైతు తమ భూమిల్లో కొంత వరకు పశుగ్రాసులు వేసుకుని పశువులకు పోషకమైనా మేతను అందించాలన్నారు. వీరితోపాటు ఏడీఏలు ధనంజయులు, గోవర్ధన్ రెడ్డి, మండల పశు వైద్యాధికారిణీ శ్రీదేవి,గ్రామ సర్పంచ్ వందవాచి పద్మమ్మ, మాజి సర్పంచ్ పాముంజ శ్రీనివాసులు, పలువురు ఉన్నారు.

విత్తన శుద్ధితో తెగులును నివారించవచ్చు

విశాలాంధ్ర-దొరవారిసత్రం: పంట వేయకముందే విత్త నాలను విత్తన శుద్ధి చేయ డం ద్వారా ప్రారంభ దశలో వచ్చే తెగులను నివారించ వచ్చు అన్ని ప్రకృతి వ్యవసా య డివిజనల్ అధికారి షభీనా అన్నారు. బుధవారం దొరవారిసత్రం మండల పరిధిలోని అక్కరపాక గ్రామంలో ప్రకృతి వ్యవసాయ బృందం సందర్శించారు. అనంతరం రైతులకు ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా కలిగే ప్రయోజనాలను అవగాహన కల్పించారు. ఇందుల్లో భాగంగా అక్కడ ఓ రైతులకు గణజీవా అమృతం,బీజా అమృతాలను డెమో చేసి చూపించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ డివిజనల్ అధికారి షబీనా మాట్లాడుతూ ప్రతి ప్రకృతి వ్యవసాయం చేసే రైతు ముందుగానే ఎక్కరాకి 400 కేజిల ఆవు పేడ, 8 కేజిల చెనగపిండి,8 కేజిల బెల్లం, 40 లీటర్ల ఆవు మూత్రాని మిశ్రమం చేసి వారం రోజులు పాటు నీడలో ఆరబెట్టాలి. అనంతరం మొదటి దశలోనే పోల్లాలో చల్లాలన్నారు.ఇలా చేయడం ద్వారా వానపాములు వృద్ధి చెంది పోల్లాలు సాగు చేయడానికి అనుకూలంగా ఉంటాయన్నారు. అనంత రం విత్తన శుద్ధి చేసి విత్తనాలను పోల్లాలో వేయాన్నారు. తద్వారా తెగులను నివారిం చవచ్చు అన్నారు. అదే విధంగా పలు ప్రయోగాలపై అక్కడ ఉన్న రైతులకు అవగాహన కల్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్క ఐసిఆర్‌పి వారికి కేటాయించిన గ్రామాల్లో ఖచ్చితంగా ప్రకృతి వ్యవసాయం ఐసిఆర్‌పిలు చేసి అనంతరం రైతులు వద్ద కూడా చేయించాలన్నారు. ఎవరైనా విధులలో ఆలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

బడ్జెట్‌లో స్వయం ఉపాధి రుణపరిమితి పెంపు

- ప్రముఖ ఛార్టెడ్ అకౌంటెంట్ వి.భాగ్యతేజ

విశాలాంధ్ర-తిరుపతి: స్వయం ఉపాధి కోసం ప్రయత్నిస్తున్న యువతకు ప్రోత్సాహకరంగా ఎలాంటి పూచీకత్తు అవసరం లేని ముద్ర రుణాల పరిమితిని ఈ బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం పెంచిందని తిరుపతికి చెందిన ప్రముఖ ఛార్టెడ్ అకౌంటెంట్ శ్రీ వి.భాగ్యతేజ తెలియజేశారు. పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా(పిఆర్ఎస్ఐ) తిరుపతి చాప్టర్ ఆధ్వర్యంలో తిరుపతిలోని న్యూ బాలాజి కాలనీలో గల గ్రీన్ హోమ్ డెవలపర్స్ కార్యాలయంలో బుధవారం వార్షిక బడ్జెట్-2024పై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన భాగ్యతేజ మాట్లాడుతూ ఈ బడ్జెట్‌లో ముద్ర రుణాల పరిమితిని రూ.10 లక్షల నుండి రూ.20 లక్షలకు పెంచారని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి అమరావతి రాజధాని నిర్మాణానికి రూ.15 వేల కోట్లు, అదేవిధంగా పోలవరం ప్రాజెక్టు పూర్తి, విశాఖ- చెన్నై కారిడార్ నిర్మాణం, రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ కోసం నిధులు మంజూరు చేస్తామని బడ్జెట్‌లో పేర్కొన్నారని వివరించారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు పలు ప్రోత్సాహకాలు అందించారని వెల్లడించారు. పన్ను పరిధిలోకి వచ్చే వేతనజీవులకు శ్లాబులను మార్చడం ద్వారా ఏడాదికి రూ.17,500 లబ్ధి కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఎస్ఐ తిరుపతి చాప్టర్ అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు చంద్రమోహన్ రావు, కార్యదర్శి దుద్యాల చంద్రమోహన్, సహాయ కార్యదర్శి సాయికుమార్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఆర్‌సికె.రాజు, మధుసూదన్, రాజేష్, మాజీ చైర్మన్లు డా. ఎన్ బి సుధాకర్ రెడ్డి, డా.స్వరాజ్యలక్ష్మి, ఆచార్య త్రిపురసుందరి తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరు సబ్ డివిజన్ పరిధిలో ఎస్పి కస్మిక తనిఖీ

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్: జిల్లా ఎస్పి ఎల్. సుబ్బరాయుడు, పుత్తూరు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో డీఎస్పీ కార్యాలయం, వడమాల పేట, పుత్తూరు అర్బన్, నారాయణవనం, వరదయ్యపాలెం పోలీస్ స్టేషన్‌లు, పుత్తూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాలను తనిఖీ చేసి ఎస్.హెచ్.ఓ. మరియు పోలీస్ స్టేషన్ల సిబ్బంది యొక్క పనితీరును సమీక్షించి జనరల్ డైరీ, కేసు డైరీ, కోర్టు క్యాలెండర్ వంటి పలు రికార్డులను తనిఖీ చేసి పరిశీలించారు. కార్యాలయాలు, పోలీస్ స్టేషన్ల నందు దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న కేసులను సకాలంలో దర్యాప్తు పూర్తి చేయుటకు అందుబాటులో ఉన్న అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి త్వరిత గతిన పూర్తి చేయాలనీ, మహిళా సంబంధిత నేరాల పట్ల వెంటనే స్పందించి బాధితులకి సరైన న్యాయం చేయాలన్నారు. నిరంతరం పుణ్యక్షేత్రాల సందర్శనార్థం యాత్రికులు వస్తుంటారు. కావున హైవే రహదారుల యందు రోడ్డు ప్రమాదాలు నివారణకు స్టాప్ అండ్ వాష్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని పరిధిలోని ఎస్.హెచ్.ఓ లకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు డిఎస్పి శ్రీనివాస రావు, సీఐలు ఓబులేసు పుత్తూరు అర్బన్, భాస్కర్ నాయక్ పుత్తూరు రూరల్, ఎస్ఐలు మరియు వడమాల పేట, పుత్తూరు అర్బన్, నారాయణవనం, వరదయ్యపాలెం పోలీస్ స్టేషన్ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయం, విద్య, ఎం.ఎస్.ఎం.ఈ, ఫుడ్ ప్రాసెసింగ్‌లకు రుణాలు మంజూరుచేయాలి

: జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్

విశాలాంధ్ర -తిరుపతి : బ్యాంకర్లు వ్యవసాయం, విద్య, ఎం.ఎస్. ఎం.ఈ వంటి ప్రాధాన్యత రంగాలకు లక్ష్యం మేరకు రుణాలు విరివిగా మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్ బ్యాంక్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా స్థాయి బ్యాంకర్స్ కమిటీ సమావేశం చైర్మన్ హోదాలో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, ఎల్డీఎం విశ్వనాథ రెడ్డి, ఆర్బీఐ ఎల్ డి ఓ పూర్ణిమ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ జి. రాంప్రసాద్, వివిధ బ్యాంకు అధికారులుతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .2024- 25 ఆర్థిక సంవత్సరానికి సంబం ధించి వ్యవసాయం, విద్య, ఎం.ఎస్.ఎం.ఈ, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి రంగాలకు ప్రాధాన్యత నిస్తూ బ్యాంకర్లం దరూ రుణాలను మం జూరు చేయడంతో పాటు నిర్దేశించబడిన లక్ష్యాలను అందిపుచ్చు కోవాలని సూచించారు. కౌలు రైతు కార్డుదారులకు క్రాప్ లోన్ కి సంబం ధించిన రుణాలను బ్యాంకర్లు సకాలంలో మంజూరు చేయా లనీ తెలి పారు. కౌలు రైతు కార్డులను రెన్యువల్ చేసుకోవాల్సిన కౌలు రైతులను గుర్తించి రెన్యువల్ చేసేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారు లను ఆదేశిం చారు. జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ కు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు రుణాల మంజూరు చేయడంలో ఎలాంటి జాప్యం చేయరా దని తెలిపారు. బ్యాంకర్లు ప్రభుత్వ ప్రాధాన్యత గల పథకాలపై ప్రత్యేక దృష్టి పెట్టి లక్ష్యం మేరకు రుణాలను మంజూరు చేయాలని తెలిపారు. జిల్లాలో ఫైనాన్స్ లిటరసీ కార్యక్ర మంలో భాగంగా డిజిటల్ లావాదేవీల పై ప్రజలకు అవగాహన కల్పిం చేలా ప్రత్యేక శిబిరాలను నిర్వహించా లని తెలిపారు. కల్పించాల న్నారు. అనంతరం Annual credit plan 2024-25 బుక్ లెట్ ను జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సమావేశ ంలో డి ఆర్ ఓ పెంచల్ కిషోర్, నాబార్డ్ డి.డి.ఎం సునీల్, డిఆర్డిఏ పి డి ప్రభావతి, జిల్లా సూక్ష్మ సేద్య అధికారి సతీష్ పాల్గొన్నారు.

ఈవిఎం గోడౌన్ వద్ద నిరంతర నిఘా పటిష్టమైన భద్రత ఉండాలి: కలెక్టర్

విశాలాంధ్ర -తిరుపతి : జిల్లాకు సంబంధించి పోల్ అయిన ఈవీఎంలను భద్రపరిచిన గోదాము వద్ద 24 - 7 నిరంతరం పటిష్టమైన భద్రత, సీసీ కెమెరాల నిఘా ఉండాలని, డిఫెక్టివ్ ఈవిఎం లు ఎన్నికలలో వాడనివి బెల్ బెంగళూర్ కు కట్టుదిట్టమైన భద్రత నడుమ తీసుకెళ్ళాలని తిరుపతి కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ డా. ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు నెల వారీ తనిఖీల్లో భాగంగా తిరుపతి జిల్లా రేణిగుంట విమానాశ్రయం సమీపంలోని సెంట్రల్ వేర్ హౌసింగ్ గోడౌన్ నందు పోల్డ్ ఈవీఎం లను భద్ర పరచబడిన గోదామును రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల సమక్షంలో గోదాములో భద్రపరిచిన ఈవీఎం యంత్రాలు బియులు, సియూలు, వివి ప్యాట్ లను, అక్కడి భద్రతా చర్యలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలన చేశారు. ఎన్నికలలో వాడని డిఫెక్టివ్ బ్యాలెట్ యూనిట్లు 160, కంట్రోల్ యూనిట్లు 49, 124 వివిప్యాట్ లను శ్రీకాళహస్తి డిప్యూటీ తహశీల్దార్ వెంకటేశ్వర్లు వెంట కట్టుదిట్టమైన ఎస్కార్ట్ భద్రత నడుమ డిజిటి వాహనంలో బెల్ కంపెనీ బెంగుళూరు కు పంపుతున్నామని కలెక్టర్ తెలిపారు. వర్షాకాల నేపథ్యంలో ఎక్కడైనా లీకేజీల ఉన్నాయా అని, పోల్ అయిన ఈవిఎం ల సీల్ లు యథా తథంగా ఉన్నాయా లేదా అని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు. సెంట్రల్ వేర్ హౌసింగ్ సొసైటీ మేనేజర్ రమేష్ బాబు కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎస్డిసి మరియు ఈవిఎం గోడౌన్ ఇంఛార్జి కోదండ రామిరెడ్డి, ఎలక్షన్ సూపరింటెండెంట్ చంద్ర శేఖర్, ఎలక్షన్ డిటి పవన్ తదితరులు పాల్గొన్నారు.

జాగిలాల పనితీరును పరిశీలించిన ఎస్పీ

విశాలాంధ్ర -తిరుపతి : ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్సు జాగిలా పనితీరును బుధవారం టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీని వాస్ పరిశీలించారు.. హంటర్, గంగ పేర్లు గల ఈ జాగిలాలు టాస్క్ ఫోర్సు కార్యాలయం ప్రాంగణంలో తమ పనితీరును ప్రదర్శిం చాయి. ఎర్రచందనం స్మగ్లర్ల ఆటకట్టించేందుకు ఈ జాగిలాల సేవలను కూడా అదనంగా వినియోగించడంపై దృష్టి సారిస్తామని ఎస్పీ తెలిపారు. టాస్క్ ఫోర్సుకు ఐదు జాగిలాలు ఉన్నాయని, రెండు తిరుపతిలోనూ, మిగిలిన మూడు కడప, రైల్వే కోడూరు సబ్ కంట్రోల్ లలో ఉపయోగిస్తున్నమన్నారు. అనుమానిత చెక్ పోస్టులతో పాటు, అటవీ ప్రాంతాల వైపు ప్రయాణించే వాహనాలను జాగిలాల ద్వారా తనిఖీ చేయనున్నట్లు తెలిపారు. వివిధ ప్రాంతాల్లో డంప్ లను ఏర్పాటు చేసి ఉంటారని, వీటిని జాగిలాలు వెంటనే కనుగొనే పరిస్థితి ఉంటుందని అన్నారు. గతంలో కూడా జాగిలాల సేవలను వినియోగించుకున్న విషయం తెలిసిందేనని, అదే తీరులో మళ్లీ తాజాగా జాగిలాలను ఉపయోగిం చుకోనున్నట్లు చెప్పారు. ప్రయోగాత్మకంగా టాస్క్ ఫోర్స్ కార్యాల యం ప్రాంగణంలో జాగిలాల పనితీరును పరిశీలించగా, అవి విజయవంతంగా పని చేశాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ (ఆపరేషన్స్) సురేష్ కుమార్ రెడ్డి, జాగిలాల ట్రైనర్లు పాల్గొన్నారు.

గంజాయి, రౌడీయిజాన్ని అరికట్టాలి

– హోంమంత్రికి వినతి పత్రం అందచేసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర – గూడూరు : అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా హెూమ్ మినిష్టర్ ఛాంబర్ నందు హెూం మంత్రి వంగలపూడి అనిత నీ గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మాట్లా డుతూ గూడూరు నియోజకవర్గం నందు రౌడీయిజంను ,గంజాయి, మత్తు పానియాల సరఫరాను అరికట్టాలన్నారు. లా అండ్ ఆర్డర్ సరిగా పనిచేసేలా తగు చర్యలు తీసుకోవాలని ఆయన హెూం మంత్రిని కోరారు అన్నారు. ఈయన వెంట నాయకులు వాటంబేడు శివకుమార్, గణపర్తి కిషోర్ నాయుడు,కేతంరెడ్డి మోహన్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను

విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో చిత్తూరు, తిరుపతి జిల్లాలో
దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను.
ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.

పనిచేయవలసిన మండలాలు :

తిరుపతి సిటీ, వడమాలపేట, నగరి, నాగలాపురం, డక్కిలి, ఏరాల,
రామచంద్రాపురం, సదుం, యాదమరి, వరదయ్యపాళెం
బంగారుపాలెం, రొంపిచెర్ల, పూతలపట్టు, శాంతిపురం, గుడుపల్లె

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబరు: 9490952134

కూటమి పాలనలో ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు : నారా భువనేశ్వరి

విశాలాంధ్ర - కుప్పం : గ్రామ ప్రజలకు, తెలుగు మహిళలకు, నా ఆడబిడ్డలకు హృదయపూర్వక నమస్కారాలు అని అంటూ పైపాళ్యం ముఖాముఖి కార్యక్రమంను నారా భువనేశ్వరి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వైసీపీ పాలనలో అనేక అరాచకాలతో విసిగిపోయిన మీరు 2024 ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేశారు. వైసీపీ పాలనలో ఒక్క గ్రామం కూడా అభివృద్ధి చెందలేదు. రాష్ట్రంలో నేడు కొలువుదీరిన కూటమి పాలనలో ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు..మీకు పూర్తి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం ఉంది. రాష్ట్ర ప్రజలంతా ఒకే తాటిపైకి వచ్చి కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి, ప్రజాప్రభుత్వాన్ని తీసుకొచ్చారు. చంద్రబాబు నాయకత్వం గురించి మీరందరికీ తెలుసు.. వైసీపీ ప్రభుత్వం గత ఐదేళ్లుగా పేదల పొట్ట కొట్టింది, చంద్రబాబు ప్రజలకు ముఖ్యమైనవన్నీ అందిస్తారు. ఆగష్టు 15న పేదవారి కోసం అన్నాక్యాంటీన్లను తెస్తారు. 2.70లక్షల మందికి ప్రతి రోజు సంవత్సర కాలంలో 7.5కోట్ల మంది అన్నా క్యాంటీన్లలో భోజనం చేశారు. చంద్రబాబు గత పాలనలో అమలు చేసిన పథకాలను మళ్లీ అమలు చేస్తారు. వైసీపీ నాయకులు నోటికొచ్చిన హామీలు ఇచ్చి మిమ్మల్ని మోసం చేశారు...ప్రశ్నిస్తే దాడులు చేశారు, అక్రమ కేసులు పెట్టారు. కుప్పం నియోజకవర్గానికి చంద్రబాబు ఏమేమి ఇస్తామని చెప్పారో అవన్నీ ఇస్తారు. కుప్పం నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ తెచ్చిన పైపాళ్యం ప్రజలందరికీ నా నమస్కారాలు. మీ గ్రామా న్ని రాష్ట్రంలో నంబర్ వన్ స్థానంలో నిల బెట్టేం దుకు నా వంతు కృషి చేస్తాను. ప్రాణా లను అడ్డుపెట్టి కుప్పంలో చంద్రబాబును గెలిపిస్తున్న ఘనత మన పార్టీ కార్యకర్తలది...ఇతర ఏ పార్టీకి ఇంత పటిష్టమైన కార్యకర్తలు లేరు. పార్టీ కార్యకర్తలు, మహిళలను చూస్తే నాకు బంగారుపాళ్యంలోని హంసవేణి గుర్తుకొస్తుంది. నేను నిజం గెలవాలి కార్యక్రమానికి వెళ్లినప్పుడు హంసవేణిని పరామర్శించాను. కేవలం కుళాయిలో మంచినీరు రావడం లేదు, రిపేరు చేయించాలని వైసీపీ నేతలను అడిగినందుకు తన రెండు కళ్లను వైసీపీ దుర్మార్గులు పీకేశారు. ఇలాంటివి మరెన్నో దుర్మార్గపు పనులకు పాల్పడ్డారు. చంద్రబాబు పాలనలో స్త్రీలకు రక్షణ చాలా ఎక్కువగా ఉంటుంది. ఏపీ విభజన తర్వాత రాష్ట్రానికి చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక 6ఏళ్ల బాలికపై 60ఏళ్ల వృద్ధుడు అత్యాచారం చేస్తే ఆ నిందితుడు చంద్రబాబు తీసుకునే చర్యలకు ముందుగానే భయపడి ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు. సూపర్ సిక్స్ పథకాలను ఏమైతే చంద్రబాబు ప్రకటించారో అవన్నీ అమలు చేస్తారు... వీటితో ఆగకుండా ఇంకెంత చేయగలరో అవన్నీ చేస్తారు.రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందు తుంది. వైసీపీ చేతకాని పాలనలో మన రాష్ట్రానికి రాజధాని లేకుండా పోయింది. 2019లో కూడా చంద్రబాబు ముఖ్యమంత్రి గా గెలిచి ఉంటే మన రాష్ట్రం ప్రపంచస్థాయిలో నిలబడేది.నేడు చంద్రబాబు ముఖ్య మంత్రి అయ్యాక మరోసారి ప్రపంచ నలుమూలల నుండి పెట్టుబ డులు పెట్టేందుకు వివిధ కంపెనీల వారు వస్తున్నారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని మరోసారి కోరుకుం టున్నాను. మీరు నాకు పలికిన ఘన స్వాగతం నాకు ఓ పండు గలా అనిపించింది...మీ అందరికీ నా ధన్యవాదాలు... మనకు పదవులు శాశ్వతంకాదు. ప్రేమాభిమా నాలు, ఆప్యాయత ము ఖ్యం. కార్యకర్తల సంక్షేమమే మన ధ్యేయంగా పార్టీ నేతలు ముం దుకు సాగాలని కోరుతున్నాను అని నారా భువనేశ్వరి అన్నారు.

విశాలాంధ్ర
జాతీయ తెలుగు దినపత్రికకు
72వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు తెలుపుతూ..
పత్రిక యాజమాన్యానికి,
సిబ్బందికి, విలేకరులకు మా...
హృదయపూర్వక శుభాకాంక్షలు.

విశాలాంధ్ర 72వ
వార్షికోత్సవ
శుభాకాంక్షలు

విశాలాంధ్ర
అభిమానులు
చంద్రగిరి, తిరుపతి జిల్లా.